


2వ పేజీలో...

# తండాల్లో సమగ్రాభివృద్ధి

- గ్రామాల్లో అన్ని సౌకర్యాలు మెరుగు
- పంచాయతీల్లో కనీస అవసరాలు పూర్తి
- హైమాస్ట్ లైట్లు, నూతన భవనాలు ప్రారంభం
- చెరువుకొమ్ముతండ, పువ్వాడ నగర్ సభల్లో మంత్రి


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 23, సెప్టెంబర్ 2023 16 పేజీలు






నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లంతో కలిసి ప్రభుత్వ విప్ రేగా ఏర్పాట్ల పరిశీలన

## 30న భద్రాద్రిలో ..

# కేటీఆర్ పర్యటన

భద్రాచలం, ప్రభాతవార్త : ఈనెల 30వ తేదీన భద్రాచలం నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని, పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు రేగా సలహాలు, సూచనలు అందించారు. ఆయన వెంట తెల్లం వెంకట్రావుతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గుండుగుత్తాగా..

# గుడ్ బై

### -బీఆర్ఎస్‌కు తుమ్మల వర్గం నేతల రాజీనామాలు

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా అదే బాటలో ఆయన అనుచరులు కాంగ్రెస్ బాట పట్టారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన తుమ్మల ముఖ్య అనుచరులు శుక్రవారం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీ సిటీలో జరిగిన తుమ్మల అనుచరుల ప్రత్యేక సమావేశంలో బీఆర్ఎస్‌కు రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశం అనంతరం రాజీనామాల అంశాన్ని తుమ్మల ముఖ్య అనుచరుడు, కాంగ్రెస్ నేత సాధు రమేష్‌రెడ్డి మీడియాకు వివరించారు. నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నేతలతో పాటు తుమ్మల అభిమానులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఉనికి కూడా లేని బీఆర్ఎస్ పార్టీని బలమైన పార్టీగా నిర్మించిన తుమ్మల విషయంలో అధిష్టానం పొమ్మనలేక పొగబెట్టినట్లుగా అవమానాలకు గురిచేసిందని సమావేశంలో పాల్గొన్న పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మల బాటలోనే తాము కాంగ్రెస్ పార్టీలో చేరబో తున్నట్లు ప్రకటించారు. అదలా ఉండగా ఈ సమా వేశానికి హా జరైన నేతలందరూ తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నుండే పోటీ చేయాలని కోరారు.

## పేట నియోజకవర్గంలో..

# కృత్రిమ ఇసుక తయారీ

- ప్రభుత్వ నిర్మాణాల్లో మితిమీరిన వినియోగం
- ఇంజనీర్ల ఆమోదంతోనే జరుగుతున్నదా
- నాణ్యతా ప్రమాణాలపై అనుమానాలు
- ఇంతకీ మైనింగ్ వారు ఏమంటారో



అశ్వారావుపేట-ప్రభాతవార్త : పేట నియోజకవర్గంలోని ఒక ప్రధాన ప్రాంతంలో కృత్రిమ ఇసుక తయారీ ముమ్మరంగా సాగుతున్నది. క్వారీల నుంచి రాళ్ళను తవ్వితీసి, వాటిని క్రషింగ్ చేస్తూ ఆర్టిఫిషియల్ శాండ్ పెద్దఎత్తున సేకరిస్తున్నారు. చుట్టుపక్కల అనేక మండలాల్లో ప్రస్తుతం నడుస్తున్న సివిల్ వర్కుల్లో దీన్ని విచ్చలవిడిగా వినియోగి స్తున్నట్లు తెలుస్తున్నది. సిమెంట్ రోడ్లు, పలు ప్రభుత్వ కార్యాలయ భవనాల కోసం సహజసిద్ధ ఇసుకకు ప్రత్యామ్నా యంగా వాడేస్తున్నా రనేది బహిరంగ రహస్యం. నిత్యం ఆ క్వారీ నుంచి ట్రాక్టర్లు, ట్రక్కుల్లో తరలి స్తున్నట్లు ఆక్కడి వారు కొందరు చెబుతున్నారు. రానురానూ వాగులు, వంకల్లోని ఇసుక అనేక కారణాల చేత అంతరించి పోతున్న తరుణంలో.,ఇలా కృత్రిమ ఇసుక డిమాండ్ పెరగడంతో ఈరోజు ఇదే మంచి వ్యాపారంగా తయారైకూర్చుంది.

2వ పేజీలో...

# సత్తుపల్లి రేంజర్‌పై అవినీతి ఆరోపణలు

సత్తుపల్లి అటవీ అభివృద్ధిశాఖ అధికారిగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన రేంజర్ వెంకటేశ్వర్లు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆ శాఖ హెడ్ ఆఫీస్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు వరంగల్ జోనల్ స్క్వాడ్ డిఎఫ్‌వో నాగభూషణం ఆధ్వర్యంలో రేంజర్ సందీప్‌రెడ్డి, డీఆర్‌వో వెంకట్రావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ఏడుకొండలు నలుగు సభ్యులుగల బృందం బుధ, గురువారాలు సత్తుపల్లిలో మకాం వేసి రేంజర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు.

16లో..

## ఆయిల్‌ఫామ్ సాగుకు ఎకరాకు రూ.50 వేల వరకు

# రాయితీ

ఆయిల్‌ఫామ్ సాగు ప్రగతిపై కలెక్టర్ సమీక్ష





16 లో..

# తండాల్లో సమగ్రాభివృద్ధి

**రఘునాథపాలెం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**
తండాల్లో సమగ్రాభివృద్ధి చేసి చూపించానని, గ్రామాల్లో అన్ని సౌకర్యాలు మెరుగుపరిచినట్లు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెరువుకొమ్ముతండ, పువ్వాడనగర్‌లో పంచాయతీ భవనాలను, హైమాస్ట్ లైట్లు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వంద రోజుల వ్యవధిలోనే పంచాయతీ భవనాలను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. తండాల్లో కనీస అవసరాలు పూర్తి చేశానని సింహ భాగం నిధులన్నీ ఖర్చు పెట్టి ప్రగతి పథం వైపు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో 20 తండాలను కొత్తగా పంచాయతీలు ఏర్పడిన నాటినుండి నేటి వరకు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. తన హయాంలో ఏకైకమండలం కావడంతో ప్రతిఏటా తన కోటాకింద విడుదల అవుతున్న నిధులన్ని గ్రామాలకే కేటాయించి మండలాన్ని ముందువరసలో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు ఈ రెండు గ్రామాల్లో గిరిజనులు రాత్రిఅయినప్పటికి సాంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్‌లు బాణోతు మంగమ్మ, కాంపాటి లలిత వారిని మంత్రి నూతనంగా ప్రారంభించిన భవనాల్లో సర్పంచ్‌లకు కేటాయించిన చాంబర్‌లో వారి స్థానాల్లో కూర్చోపెట్టి



శాలువలతో సత్కరించారు. ఆయా గ్రామాల్లో కొత్తగా మంజురైన రహదారులు కూడా మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ . సత్యప్రసాద్ జడ్‌పిటిసి మాళోతు ప్రియాంక ఎంపిటిసిలు ఉప్పెర్ల వనజకొండల్రావు, తేజావత్ రాణిశంకర్, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నాయకులు బాణోత్ దేవేందర్, కాంపాటి రవి, కుర్రా భాస్కర్‌రావు, సిఇవో వివి అప్పారావు, డిఆర్‌డివో ఎం.విద్యాచందన, ఎంపిడివో ఆర్. రామకృష్ణ, ఉపసర్పంచ్ బాదావత్ శంకర్ వైస్ ఎంపిపి గుత్తా రవి, బిఆర్‌ఎస్ అధ్యక్షులు వీరునాయక్, ఎఇ కొత్తపల్లి ఆదిత్యరాజు,ప్రముఖ కాంట్రాక్టర్ చుండూరు పట్టాబి, కార్యదర్శి యండి పజల్ తదితరులు పాల్గొన్నారు.

# పేట నియోజకవర్గంలో కృత్రిమ ఇసుక తయారీ

**(మొదటి పేజీ తరువాయి..)**

(మొదటి పేజీ తరువాయి..)

### అసలు దీన్ని వాడవచ్చా ?

"సిలికా లేదా సిలికాన్ డయాక్సయిడ్" అనే శాస్త్రీయ నామధేయంగల ఇసుక అనేది కాంక్రీట్ పనుల్లో కీలకమనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐతే ఈ సహజ సిద్ధమైన సరుకు ఇందాక చెప్పుకున్నట్లు క్రమేపీ తగ్గిపోతున్న సి ్థతిలో.,కృత్రిమంగా తయారు చేయడం మొదలయింది. మరి ఇది సహజసిద్ధ ఇసుకకు ప్రత్యామ్నాయమేనా, ఈ వినియోగం వల్ల నిర్మాణాలు పదికాలాలపాటు క్షేమంగా ఉంటాయా అనే సందేహాలు అందరిలోనూ కలుగుతాయి. ఈ ప్రశ ్నలకు కూడా నిపుణుల నుంచి సమాధానాలు అందుతున్నాయి. అవేంటో చూద్దాం. భాతరదేశంలోని అవర్‌మల్, సకోలి, అమరావతి(మహారాష్ట్ర), ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన పలువురు సాంకేతిక నిపుణులతో పాటు, నాగపూర్‌కి చెందిన డాక్టర్ రాజేంద్ర పి మెగ్రీ, డాక్టర్ ధనుంజయ్ కె పర్బత్, సాంకేతిక విద్యా డైరెక్టర్ సుధీర్‌ప్రహద్‌రావ్ బజాద్, లు ఈ కృత్రిమ ఇసుకమీద పరిశోధన చేసి, జాతీయ స్థాయిలో పేపర్లు సమర్పించారు. వారి స్టడీ ప్రకారం "సహజ సిద్ధ ఇసుకలో 60 నుంచి 80 శాతం కృత్రిమ ఇసుకను కలిపి, నిర్మాణాలు సాగించవచ్చని" ధృవీకరించారు. ఐతే ఆ కృత్రిమ ఇసుక తయారీలో పాటించాల్సిన పారామీటర్లను కూడా పేర్కొన్నారు. ఒక్కో ఇసుక రేణువు సైజ్ 0.0625 నుంచి 2 మిల్లీ మీటర్లు ఉండాలి. అంతకు తక్కువ లేదా ఎక్కువ ఉన్నా కాంక్రీట్ కన్సాలిడేషన్ లో ఇబ్బందులు వస్తాయన్నారు. ఈ పరిస్థితుల్లో పలు క్వారీల్లో మనుషులు తయారుచేసే ఇసుకలో ఆ ప్రమాణాలు ఉన్నాయో లేదో పరిశీలించిన తరువాత మాత్రమే, దాన్ని సివిల్ వర్కుల్లో అనుమతించేంత ఓపిక లేదా సమయం మన ఇంజనీర్లకు ఉందా అనేది ఇక్కడ ప్రశ్న. అంతే కాదు క్వారీలనుంచి తవ్వితీసే రాళ్ళు విధిగా "శాండీస్టోన్ లేదా క్వార్ట్జ్ లక్షణాలు" కలిగి ఉండాలి. పైగా ఈ కృత్రిమ ఇసుకను వినియోగించే సందర్భాల్లో సహజ ఇసుకను వాడేటప్పుడు వినియోగించే సిమెంట్ పాళ్ళకన్నా అత్యధికంగా కలపాలని, వాటర్ క్యూరింగ్ కూడా చాలా ఉండాలని సూచించారు. ఈపాటి ప్రాధమిక జాగ్రత్తలు పాటించకుంటే సత్ఫలితాలను ఇవ్వదని ఆ నిపుణులు అభిప్రాయపడ్డారు. మరి ఈ పరిస్థితుల్లో అశ్వారావుపేట కృత్రిమ ఇసుక తయారీ ఇదే సాంకేతిక ప్రమాణాలతో తయారవుతున్నాదా అనే విషయాన్ని అనుమతులిచ్చిన "మైనింగ్ వారు-పలు శాఖల ఇంజనీర్లు" సంయుక్త పర్యవేక్షణతో పరిశీలించాల్సి ఉన్నది. ఇక్కడ మరో ముఖ్యమైన అంశం ఏమంటే కేవలం కృత్రిమ ఇసుకను మాత్రమే వాడకూడదని కూడా వివరించారు. కనీసం 20శాతం అయినా న్యాచురల్ శాండ్ ని కలపాలన్నారు కదా. మరి మన వద్ద హడావిడిగా జరిగిపోతున్న సిమెంట్ రోడ్లలోను, భవన నిర్మాణాల్లో వాడుతున్న ఈ ఇసుక విషయంలో ఈ జాగ్రత్తలను ఏ ఇంజనీర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అసలు లేనే లేదు. ఇంకో ముఖ్య అంశం ఏమంటే ఇందులో సిమెంట్ పాళ్ళను అధికంగా వాడాలని నిపుణులు చెప్పారు. కానీ అదేమీ లేకుండా విచ్చలవిడిగా సివిల్ పనులు సాగిపోతున్న విషయం కాదనలేనిది. పోతే ప్రజలే కదా అనుకుంటే ఎలా ? సాంకేతికంగానైతే అసహజ ఇసుకను వాడవచ్చని నిపుణులే తేల్చిచెప్పారు. అందులో అనుమానం లేదు. కానీ అందుకు వారు అనేక నియమాలు పెట్టారు. అవి పాటించని పక్షంలో మాత్రం దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదు.

### మైనింగ్ వారు ఏమంటారో మరి ?

కృత్రిమ ఇసుక తయారీ కేంద్రంలో తవ్వకాలకు అనుమతులిస్తున్న మైనింగ్ వారు కూడా ఆలోచించాలి. ఆ క్వారీలో లభ్యమవుతున్న రాళ్ళనుంచి కృత్రిమ ఇసుకను తయారు చేయవచ్చా ? ఇవి నిపుణుల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా ? అడ్డగోలుగా ఎలాపడితే అలా అనుమతులు ఇచ్చేయవచ్చా ? అనేకోణంలో పరిశీలించాలి. ఈ అశ్వారావుపేట కృత్రిమ ఇసుక క్వారీకి మైనింగ్ వారి సకల అనుమతులు ఉన్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. అది నిజమే కావచ్చు. వాటి డాక్యుమెంట్లకోసం సమాచార హక్కు చట్టం కింద కోరడమైనది. అవి చేతికి అందితే నిపుణుల సూచనలతో, ఈ అనుమతులను సాంకేతికంగా సరిచూసి, ఇక్కడి కృత్రిమ ఇసుక లోగుట్టుని వెల్లడించే వీలున్నది. నిత్యం ఎన్ని ట్రక్కుల ఇసుక రవాణా అవుతున్నది ? ఎక్కడికి వెళుతున్నది ? ఎంత రేట్లకు అమ్ముతున్నారు ? ఏ మండలాల్లో ఏ ప్రభుత్వ పనులకు వాడుతున్నారు ? అనే అంశాలపైనా అధ్యయనం జరుగుతున్నది. అవన్నీ బయటకు వస్తేనే తప్ప, అప్పటిదాకా ఇది అక్రమ క్వారీ అనిగానీ, ఈ ఇసుకవల్లనే అనర్ధాలు జరుగుతున్నాయని గానీ, అనడం సహేతుకం కాదు.

# విద్యార్థులకు పునాది సుంచే విద్యావ్యవస్థ పటిష్ట పరచాలి

**-జీపీఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పీవో**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
గిరిజన సంక్షమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పునాది సుంచే విద్యావ్యవస్థ పటిష్ట పరచడానికి అనేక రకాల చర్యలు తీసుకోవడం వారికి అర్థమయ్యే రీతిలో అక్షరాలు గుర్తించే విధంగా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని రాజుపేట కాలనీలో జిపిఎస్ స్కూల్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి పిల్లవాడితో బోర్డుపై గణిత, చతుర్విధ



ప్రక్రియలు, ఇంగ్లీష్, తెలుగు చదివించడం బోర్డుమీద రాయించడం చేయించి, పిల్లల ప్రతి అంశంలో చురుకుగా ఉండడంతో ఉపాధ్యాయులను ఆయన అభినందించి ఇప్పటినుండి ప్రతి పిల్లలు ఇదేవిధంగా అన్ని అంశాలను కులంకషంగా అర్థం చేసుకొని రానున్న తరగతులలో మంచి ప్రావీణ్యత సాధించేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని గ్రీన్ బోర్డును పెయింటింగ్ మంచిగా వేయించాలని సంబంధిత హెచ్‌ఎంకు తన సొంతంగా రూ.500 అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వైల్ఫేర్ అధికారిని మణెమ్మ, రాజుపేట ఎల్ ఎఫ్ ఎల్ హెచ్‌ఎం బాసియా తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట మండలంలో పలు గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న పటు క్లినిక్‌లు మరియు ల్యాబ్‌లను సీజ్ చేసినట్లు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య తెలిపారు. శక్రవారం పసర, నాగారం గ్రామంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లు ల్యాబ్‌లను నమ్మదగిన సమాచారం మేరకు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య దాడులు నిర్వహించి సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ పసర, నాగారం గ్రమానికి చెందిన ఆర్‌ఎంపీలు నాగరాజు, కాంతారావు, వెంకటేశ్వర్లు, అను ముగ్గురు నిబంధనలకు విరుద్దంగా క్లినిక్‌లు నిర్వహిస్తుండడంతో, సీజ్ చేసినట్లు తెలపారు. వాస్తవానికి వీరు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. అందుకు విరుద్ధంగా వేద్యం అందిస్తునట్లు తేలడం జరిగిందన్నారు. ఎంబిబిఎస్ డాక్టర్ ద్వారా రిజిస్టర్ అయి లైసెన్స్ కలిగి ఉండి మాత్రమే క్లినిక్ నిర్వహించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండడం వల్ల సీజ్ చేసి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలోని సుజాత ల్యాబ్ యాజమాన్యం ప్రభుత్వ నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు టెస్టులు నిర్వహిస్తున్నందున చర్యలు చేపట్టడం అయినదని అన్నారు. అదే విధంగా లక్ష్మి ల్యాబ్ అనుమతి కోసం దరఖాస్తు చేసినందున అనుమతి వచ్చేవరకు వేచి ఉండకుండా తెరిచి ఉంచినందున యాక్షన్ తీసుకోవడం జరిగిందన్నారు. సూర్య క్లినిక్ ఎంబిబిఎస్ డాక్టర్‌తో వైద్యం నిర్వవహిస్తున్నప్పటికీ లైసెన్స్ లేనందున చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలువురిపై ముందు ముందు కూడా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆర్.ఎం.పి వైద్యులకు వారి వారి హక్కులను నిబంధనలను పరిమితులను తెలియజేస్తూ కౌన్సిలింగ్ నిర్వహించే చర్య చేపట్టునున్నట్లు తెలిపారు. అయినను మార్పు రాకపోతే చట్టరీత్యా చర్యలు తప్పవనీ హెచ్చరించారు. ప్రజలు కూడా ఎవరిని పడితే వారిని గుడ్డిగా నమ్మి వైద్యం కోసం వళ్ళవద్దని, వాస్తవాలు తెలుసుకోవాలని అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను నిష్ణాతులైన వైద్యులను వారి సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి ఖర్చు చేస్తుందని అనవసరంగా అనుభవంలేని ఆర్‌ఎంపీలను నమ్మి ఆరోగ్యాన్ని పోగొట్టుకోవద్దని డబ్బును వృధా చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లం అప్పయ్యతో పాటు డివిఎస్‌ఎమ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాల్లో నిబంధనలు పాటించండి

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**పలు ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతులు పరిశీలన**

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని టిఎస్బి పాస్ ద్వారా భవన నిర్మాణ అనుమతులు పొందాలని, టిఎస్బిపాస్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. నగరంలోని టిఎస్‌బి.పాస్ ద్వారా భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసిన నిర్మాణ స్థలాలను, ఆక్యుపెన్సీ ధ్రువ పత్రాల జారీ కోసం నగర పరిధిలోని బాల సముద్రం, వికాస్ నగర్, ప్రకాశ్‌రెడ్డిపేట, ఐడియా స్కూల్ ప్రాంతం, న్యూశాయంపేట, జాగీర్, రంగంపేట, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. టిఎస్బి పాస్‌లో అనుమతి పొంది నిబంధనలు తూ.చ తప్పకుండా పాటిస్తూ నిర్మాణాలు చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిటి ప్లానర్ వెంకన్న, టిపిఓ బషీర్ పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గణనాధుడికి మహిళలు ప్రత్యేక పూజలు

కొణిజర్ల, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):
గత ఐదు రోజులుగా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణనాధుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన కొణిజర్లతో పాటు సింగరాయపాలెం, పల్లిపాడు తదితరర గ్రామాల్లో గణనాధుని వేడుకల్లో భాగంగా శుక్రవారం పవిత్రదినం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున గణనాధుని మండపాల వద్దకు చేరుకొని ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజాము నుండి ఈ వేడుకలకు సిద్ధమవుతూ తమలపాకు, ఒక్క అరటి పండ్లు, కుంకుమలను గణనాధుని వద్దకు భక్తిశ్రద్ధలతో తీసుకొచ్చి మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా లలితి సహస్రనామ నామకరణతో పూజారులు మొదట గణనాధునికి పూజలు రోజువారిలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ కుంకుమ పూజా కార్యక్రమాన్ని మహిళామణులు ఘనంగా నిర్వహించాఆరు. ఐదో రోజు సందర్భంగా గణనాధుడికి కుంకుమ పూజలో భాగంగా మహిళలు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు అందరూ కుంకుమ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు తమ పసుపు కుంకుమలు బాగుండాలని వేడుకోగా చిన్నారి పిల్లలు గొప్ప చదువులు ఆ గణనాధుడు ప్రసాదించాలని వేడుకోగా పాల్గొన్న సకలజనుల మహిళలు తమ కుటుంబాలు బాగుండాలని సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడు ఈ సంవత్సరం కాచి కాపాడాలని, ఈ కుంకుమ పూజా కార్యక్రమంలో ప్రత్యేకంగా గణనాధుడికి పూజలను ఎంతో భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం ఆయా గణపతినాధుని పూజా కార్యక్రమాల వద్ద కమిటీల సభ్యులు ఇతర ధాతల సహాయ సహకారాలతో ఈ కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించినటువంటి కమిటీ సభ్యులు, భక్తులు ఈ పూజలో పాల్గొన్నటువంటి ప్రతిఒక్కరికీ కూడా స్వామి వారు తీర్థప్రసాదాలతో పాటు కుంకుమ పూజ నిర్వహించినటువంటి ప్రతిఒక్కరికి కూడా ప్రత్యేకమైన కుంకుమ పూజ నిర్వహించినటువంటి సామాగ్రిని ప్రతి మహిళలు అందుకునే విధంగా భక్తిశ్రద్ధలతో వారు కృషి చేశారు. ఈ కుంకుమ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### అనుమానాస్పద స్థితిలో ఉపాధ్యాయుడు మృతి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):
అనుమానస్పద స్థితిలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని కుదుములపాడు వద్ద రోడ్డు పక్కన ఓ వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గమనించారు. అనంతరం అతని వివరాలు సేకరించగా మృతుడు ఏలూరు జిల్లా కుక్కునూరు ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేసిన అరుణ్ కుమార్(48)గా గుర్తించారు. సదరు ఉపాధ్యాయుడిపై స్కూల్‌లో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జరిగిన పంచాయతీ అనంతరం నిత్యం త్రాగుతూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### వెంకయ్య మృతి పార్టీకి తీరని లోటు: నున్నా



చింతకాని, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త :
రాఘవాపురం గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు దొబ్బల వెంకయ్య మృతి పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శుక్రవారం పేర్కొన్నారు. రాఘవపురంలోని వెంకయ్య స్వగృహంలోని మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. గ్రామంకు పార్టీ నిర్మాణంలో వెంకయ్య చేసిన కృషి ఎనలేనిదన్నారు. వెంకయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మాదినేని రమేష్, పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, రాచబంటి రాము, నాయకులు మాదినేని రవి, దొబ్బల బాబు, సీపీఐ జిల్లా నాయకులు కొండపర్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. సారికను పరామర్శించిన నున్నా నాగేశ్వరరావు కొదుమూరు గ్రామానికి చెందిన సీపీఐ ఎం సీనియర్ నాయకులు సారిక వెంకటేశ్వర్లను పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పరామర్శించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న వెంకటేశ్వర్లను, నాయకులు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు

కల్లూరు, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం, చెన్నూరు, దారుకా బంజర్, పేరువంచ తదితర గ్రామాలలో నలుగురు వ్యక్తులపై ఎక్సైజ్ శాఖ బైండోవర్ కేసులు నమోదు చేసి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ ముందు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛహీ సేవాపై గ్రామీణ ప్రజల్లో అవగాహన

కురవి, సెప్టెంబర్22, (ప్రభాతవార్త
మండలకేంద్రంలోని ప్రజలకు స్వచ్ఛహీ సేవా కార్యక్రమం ద్వారా ప్రజలకు గ్రామపంచాయతీ కార్యదర్శి దివాకర్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు గృహపరిసరాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. స్వచ్ఛహీ సేవా కార్యక్రమం ద్వారా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వరకు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

## గడప గడపకు కాంగ్రెస్

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 22, (ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 3 నెలలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తామనిమాజీ శాసన సభ్యులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోకాంగ్రేస్ పార్టీ అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్‌ను ఆదరించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాణావతు భీముడు, చెరుకూరు రవి, దోసపాటి రాంబాబు, చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నీలాద్రి, బాసారంలో రెండు బి.ఎస్.ఎన్.ఎల్ టవర్‌లు మంజూరు

### స్థలాలను పరిశీలించిన డిఎఫ్‌వో సిద్దార్థ విక్రమ్ సింగ్

సత్తుపల్లి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):
ఖమ్మం జిల్లా, సత్తుపల్లి డివిజన్‌లో సెల్ ఫోన్ సిగ్నల్స్ లేని మారు మూల ప్రాంతాలలో ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్ ఆధ్వర్యంలో నీలాద్రి దేవాలయం సమీపంలో ఒక సెల్ టవర్, మండల పరిధిలోని రుద్రాదిపల్లి పంచాయతీ బాసారం గ్రామంలో ఒక సెల్ టవర్ చొప్పున పై రెండు గ్రామాలలో రెండు సెల్ టవర్ల ఏర్పాటుకు మంజూరయ్యాయి. ఇట్టి టవర్లు



ఏర్పాటుకు గాను ప్రభుత్వ భూమిని రెవెన్యూశాఖ కేటాయించాల్సి ఉండగా, ఆయా ప్రాంతాలలో ప్రభుత్వ భూములు లేక పోయే సరికి జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ సూచనల మేరకు ఫారెస్టు భూములు కేటాయించాలని ఆయన సూచించడంతో పై రెండు గ్రామాలలోని అటవీ శాఖకు సంబంధించిన స్థలాలను ఖమ్మం డిఎఫ్‌వో సిద్దార్థ విక్రమ్ సింగ్ శుక్రవారం పరిశీలించారు. పై గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్‌ల నిర్మాణానికి ఒక కుంట స్థలం అవసరం ఉన్న నేపథ్యంలో పై గ్రామాలలో ఖాళీగా ఉన్న స్థలాలను డిఎఫ్‌వో సిద్దార్థ విక్రమ్ సింగ్‌తో పాటు ఎఫ్‌డివో మంజుల, రేంజర్ పి. స్నేహలతలు, బిఎస్ఎన్ఎల్ ఏఈ కొండలరావులు పరిశీలించారు. సంబంధిత పంచాయతీల నుండి తీర్మానాలు తయారు చేసి జిల్లా అటవీశాఖ కార్యాలయానికి అందించాలని పంచాయతీ కార్యదర్శి చెన్నారావును డిఎఫ్‌వో కోరారు.



**నర్సింగ్ కళాశాల స్థలం కేటాయింపుకు సర్వే పూర్తి :**
సత్తుపల్లిలోని నూతనంగా మంజూరైన నర్సింగ్ కళాశాలకు ఐదెకరాల స్థలం కావాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్, డిఎఫ్‌వో సిద్దార్థ విక్రమ్ సింగ్‌లను కోరడం జరిగింది. సత్తుపల్లిలో 100 పడకల ఆస్పత్రి సమీపంలో ఉన్న అటవీ భూమి ఈ కళాశాల నిర్మాణానికి కేటాయించాలని ఎమ్మెల్యే సూచించడంతో అట్టి స్థలాన్ని సర్వే పూర్తి చేయడం జరిగిందని శుక్రవారం సత్తుపల్లి వచ్చిన డిఎఫ్‌వో శుక్రవారం విలేకరులకు తెలిపారు. సర్వే రిపోర్టు వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హెడ్ ఆఫీస్‌కు పంపినట్లయితే అట్టి రిపోర్టును సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ కోసం పంపడం జరుగుతుందని ఆయన అన్నారు. ఒక హెక్టారు భూమి వరకే స్టేట్ గవర్నమెంట్ పరిధిలో ఉందని, కళాశాల ఏర్పాటుకు 5 ఎకరాలుఅవసరం కావడంతో సంట్రల్ గవర్నమెంట్ అనుమతులు కావాల్సి ఉందని ఆయన అన్నారు. మండాలపాడు నర్సరీలో హరితహారం పేరుతో రూ 30 వేల మొక్కలు పెంచుతున్నామని, ఇట్టి మొక్కలు ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో నాటేందుకు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. ఈ నర్సరీల్లో చింత, నేరేడు, విప్ప, మారేడు, వేము మద్ది, తంగేడు, నార వేప, బాదం తదితర మొక్కలను నర్సరీలో పెంచుతున్నామని ఆయన అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నంద కోతుల నిర్మూలణకు మూడు జిల్లాలకు కలిపి నల్గొండలో కోతుల సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడకు కోతులను పట్టుకొచ్చి వీటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వారం రోజుల పాటు ఈ సెల్లర్‌లో ఉంచి అనంతర అడవిలోకి తీసుకెళ్లి వదులుతామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఎఫ్‌డివో మంజుల, తల్లాడ, సత్తుపల్లి రేంజర్‌లు అరవింద్, పి.స్నేహలత, నీటి పారుదలశాఖ డిఈ వెంకటేశ్వరావు, ఖమ్మం స్క్వాడ్ రేంజర్ హరిప్రసాద్‌లు ఉన్నారు.




## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజా కార్యక్రమం

సారపాక, ప్రభాతవార్త :



తాళ్లగొమ్మూరులోని పవన్ ఐ.టీ.ఐ వరసిద్ది వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజు సందర్భంగా శుక్రవారం మహిళ భక్తులు అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాటినారాయన రెడ్డి , తేజావత్, రాము, బాధవత్, భద్రు, తిరుపతి, రామారావు, పుటుకూరి. రవికుమార్, కోడూరి. రమేష్, గుంటుపల్లి. రవి, దాసరి, సాయిబ్బు భక్తులు తదితరులు హాజరయ్యారు.

## వినాయక మండపంలో సామూహిక హారతి

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని సాకేతపురి భాస్కర్‌నగర్‌లోని వినాయక మండపంలో స్థానికంగా చుట్టుపక్కల ఉన్న పిల్లలకు, అక్కడ ఉన్న కమిటీ వారికి దైవభక్తితో పాటు దేశభక్తి ఉండాలనే ఉద్దేశముతో శుక్రవారం అందరి పిల్లలను, కమిటీ సభ్యులందరినీ ఒకచోట చేర్చి సత్సంగం నిర్వహించి అనంతరం, వరసిద్ది వినాయకులకు, భారతమాతకు హారతి ఇవ్వడం జరిగినది. పిల్లలు చాలా ఉత్సాహంగా భగవంతుని సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ సేవిక సంఘం జిల్లా సహకార్యవాహక మేడూరి, సూర్యకుమారి, దుర్గ భవాని, రాజేశ్వరి, నాగ, అనుష, స్థానిక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో డీజే బాక్సులు పెట్టినవారి పై చర్యలు తప్పవు

**-ఎస్సై రాజ్‌కుమార్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ప్రజలకు ఇబ్బందికరంగా ఆటోలో సౌండ్‌బాక్స్‌లు పెట్టి విపరీతమైన సౌండ్‌తో ఆటోలను మండపంలో తిప్పినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై రాజ్‌కుమార్ ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు. పోలీస్ ఆదేశాలను ధిక్కరించి ఆటోలో డీజే బాక్సులు పెట్టినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణికులు ప్రమాదబారిన పడేలా ఆటోలను నడిపినట్లైయితే ఇకపై సహించేది లేదంటూ ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు. ఆటోలను ప్రధాన సెంటర్లలో ఎక్కడపడితే అక్కడ ఆపి ప్రయాణికులకు వాహనదారులకు పాదచారులకు ఇబ్బంది కలిగించినట్లయితే చర్యలు తప్పవని తెలియజేశారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు ఖాకీ చొక్కా ధరించి ఉండాలని ఆటో నడిపే ప్రతి డ్రైవర్ లైసెన్స్ పొంది ఉండాలని లైసెన్స్ లేని డ్రైవర్లకు ఆటోలను ఆటో ఓనర్లు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చినట్లయితే వారి పైన కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ బెదిరింపులకు బయపడేదిలేదు, సమ్మెను ఆపేదిలేదు: సిఐటియు

చర్ల ప్రభాతవార్త:




ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమించబోమని సిఐటియు మండల కన్వీనర్ కాయం రాధాకుమారి, మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 12 రోజులుగా జరుగుతున్న ఐసిడిఎస్ సమ్మెను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. సమ్మె చేస్తున్న సంఘాలతోటి ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్టీ చట్టాన్ని అమలు చేయాలని సమ్మె చేస్తుంటే సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లను కేసులు పెడతామని, భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని సిఐటీయు ప్రశ్నించింది. అంగన్వాడీ సిబ్బంది సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలంతా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె పట్ల ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ అధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్లు చర్ల అంబేద్కర్ సెంటర్ నందు భారీ స్థాయిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకురాలు కమల మనోహరి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అంగన్వాడీ సిబ్బంది పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ మానవహారం కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అర్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చర్ల ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పాలెం నాగమణి, నాయకురాళ్లు స్వరూప, ఇర్పా సత్యవతి, కృష్ణవేణి, చిలకమ్మా, సావిత్రి, నాగమణి, విజయలక్ష్మి, భారతి, భవాని, భానుమతి, పుష్ప, సుభద్ర, సమంతకమని తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలి : సీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాలలో వీధి దీపాలు వెలగక ఆదివాసీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యుడు సరియం ప్రసాద్ ఆరోపించారు. నారాయణరావుపేట గ్రామపంచాయతీలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఆయన దుయ్యబట్టారు. గ్రామాలలో రోడ్లపై చెత్త, వర్షాలకు నీళ్ళు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, శానిటేషన్ పనులు చేపించాలని ఆయన డిమాండ్ చేశారు వీధిలైట్లను కూడా తక్షణమే ఏర్పాటు చేసి విషసర్పాల భారిన పడకుండా ప్రజలకు వీధిలైట్ల సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాయం నర్సింహరావు, పాయం రాజు, కొమురం తిరుపతిరావు, కొమురం వెంకటేష్, పాయం వీరస్వామి, కుర్సం సీతయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ శ్రీనివాస్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ నిర్వహించారు. విద్యార్థులకు తెలిసీ తెలియని వయస్సులో ఆకతాయిగా బండ్లు నడపడం, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, రాంగ్‌రూట్లో వెళ్లడం వాటి వల్ల జరిగే అనర్థాలు వివరించారు. జీవితం అనేది చాలా ఉన్నతమైనది, అనవసరంగా యాక్సిడెంట్లు భారిన పడవద్దని సూచించారు. జాగ్రత్తగా వాహనాలు నడపాలని మరియు అందరూ లైసెన్స్ తీసుకోవాలని రోడ్డు ప్రమాదాలు ఏ విధంగా నియంత్రించాలో పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోవర్టులను సస్పెండ్ చేయడం వల్ల పార్టీకి నష్టం లేదు

**-పార్టీ పేరు చెప్పి అక్రమాలకు పాల్పడినందుకే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కోవర్టులుగా పనిచేసి గిరిజనులను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం వల్ల పార్టీకి ఎటువంటి నష్టం లేదని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంగాల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోడి చంటి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్సా రాఘవులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి దుమ్ముగూడెం మండలానికి చెందిన ఇద్దరు నాయకులు ఉబ్బా వేణు, తెల్లం నరేష్‌లను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఇటీవల పార్టీ నుండి సస్పెండ్ చేశారు. దీనిపై స్పందించిన వారి ఇరువురు పార్టీ నుండి సస్పెండ్ చేయడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని పత్రికల ద్వారా తెలపడాన్ని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ నుండి ఉబ్బా వేణు, తెల్లం నరేష్‌లను సస్పెండ్ చేయడం శుభపరిణామమని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం వారిద్దరూ కృషి చేసినట్లు చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పార్టీ శ్రేణులు అభిమానులు, ముఖ్యకారణమని వారు తెలిపారు. 2009 నుండి దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేశామని సస్పెండ్ అయిన ఇద్దరూ చెప్పుకోవడాన్ని వారు ఖండించారు. 2001 నుండే కాంగ్రెస్ పార్టీకి దుమ్ముగూడెం మండలంలో సర్పంచ్‌లు, ఎంపిటీసీలను గెలిపించుకున్న ఘనత దుమ్ముగూడెం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులదని వారు గుర్తుచేశారు. సస్పెండ్ అయిన ఇద్దరూ కాంగ్రెస్ జెండాను అడ్డంపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడినందునే పార్టీ నుండి సస్పెండ్ చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై కానీ, ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై కానీ విమర్శిస్తే ఉపేక్షించేది లేదని వారిద్దరికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు కుర్సం మారయ్య, పాయం శేఖర్, సోడి రామచిట్టి, పాయం తిరుపతిరావు, కొర్సా లక్ష్మణ్, సోందె తిరుపతిరావు, మడకం సాయి, అపకా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్‌భారత్' వైద్యశిబిరం విజయవంతం

## -ప్రారంభించిన చైర్‌పర్సన్ మొండితోకలత






మధిర, సెప్టెంబర్22ప్రభాతవార్త

ఆయుష్మాన్‌భారత్ ఆధ్వర్యంలో మధిరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన ఉచితవైద్యశిబిరం విజయవంతమైంది. ఈశిబిరాన్ని మధిర మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారి, బి.వెంకటేశ్వర్లు, మధిర సూపరింటెండెంట్ రవికుమార్, సీనియర్‌వైద్యుడు కనకపూడి అనిల్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు మెరుగైన వైద్యసేవలను పూర్తిస్థాయిలో ఉచితంగా అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరిండెంటెండ్ డా.బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అనుభజ్ఞులైన వైద్యులు, వైద్యసేవలకు సంబందించిన మౌళికసదుపాయాలు అందుబాటులో ఉంటున్నాయన్నారు. ప్రజలు ప్రభుత్వం అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా ఈవైద్యశిబిరంలో ప్రత్యేక విబాగాలైన ఇఎన్‌టి, గైనకాలజీ, చిన్నపిల్లల వైద్యులు, కంటివైద్యులు, గుండె, నరాలవైద్యులు, యూరాలజీ, రేడియాలజీ వైద్యులు హాజరై శిబిరానికి వచ్చిన 784మందికి పరిక్షలను నిర్వహించి అవసరమైన మందులను అందచేసారు. పలువురికి ఇసిజి, 2డిఎకో, పరిక్షలతో పాటు బిపి, షుగర్, థైరాయిడ్, కిడ్నీపరిక్షలతో పాటు పలు రక్తపరిక్షలను నిర్వహించారు. ఈశిబిరంలో వైద్యులు విజయకృష్ణ, రవికిశోర్, ప్రేమకుమార్, వెంకటేష్, పృధ్వి, వీరబాబులతో పాటు పలువురు ల్యాబ్‌టెక్నీషయన్‌లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# కామేపల్లిలో స్వచ్చత హీ సేవ కార్యక్రమం

## స్వచ్ఛత ఆదర్శ కుటుంబాలకు సన్మానం

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయితీలో స్వచ్చత హీ సేవ కార్యక్రమం లో భాగంగా స్వచ్చత ఆదర్శ







కుటుంబాలు సీనియర్ జర్నలిస్టు షేక్ ఇబ్రహీం సాజిదాబేగం, రేషన్ డీలర్ అజ్మీర మంగీలాల్, సరోజని, వస్త్ర వ్యాపారి ఎర్రా తిరుపతిరావు లక్ష్మీలను సర్పంచ్ అజ్మీరా ఆర్జన, ఉప సర్పంచ్ రాయల లక్ష్మణ్‌రావు, వార్డు సభ్యులు కన్నమాల వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్‌లు శాలువా కప్పి సత్కరించి వారి కృషి, పట్టుదలను ప్రశంసించారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు వారినిసన్మానించడం జరిగింది. అనంతరం పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ, మంచి ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ సాహిదా, అవినాష్, వంశీ, స్దానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా దూపాటి భద్రరాజు

తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త





వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ముచ్చటగా మూడో సారి తల్లాడకు చెందిన దూపాటి భద్రరాజు నియమితులయ్యారు. డైరెక్టర్లుగా తల్లాడకు చెందిన ప్రముఖ వ్యాపారి జవ్వాజి సుబ్బారావు, నూతనకల్‌కు చెందిన నాయుడు శ్రీనివాసరావులను నియమిస్తూ మార్కెట్ కమిటీ కమీషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు భద్రరాజు మొదటి నుంచి విధేయుడిగా ఉండగా తిరిగి ఆయనకే వైస్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా భద్రరాజు, సుబ్బారావు, శ్రీనివాసరావులకు తల్లాడ టీఆర్ఎస్ జోన్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, వ్యాపారులు జవ్వాజి నరసింహారావు, బొజ్జా వెంకటేశ్వర్లు, నంబూరి నారాయణరావు, నంబూరి మోహన్‌రావు, అనుమోలు సర్వేశ్వరరావు, పసుమర్తి భద్రయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## గణపతికి నాయకులు పూజలు

### అన్నారుగూడెంలో అన్నదానం

తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి, కొండూరు సుధాకర్‌లు వేర్వేరుగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుధాకర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనగా రాగమయి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సర్పంచ్ మారెళ్ళ మమత వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లూర్దుమాత పారశాల పంట పండింది



తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని డాన్ బాస్కో పాఠశాలలో ఈ నెల 20 నుంచి 22 వరకు జరిగిన మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు జరిగిన పోటీల్లో వివిధ విభాగాల్లో నారాయణపురం లూర్దుమాత పాఠశాల అన్ని విభాగాల్లో బహుమతులు దక్కించుకోవడంతో పాఠశాల పంట పండిందని హెచ్‌ఎం. దాసరి జసింత ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సీనియర్ వాలీబాల్‌లో ప్రధమ బహుమతి, జూనియర్ బాయ్స్ వాలీబాల్‌లో రెండవ బహుమతి, ఖో ఖో జూనియర్ బాయ్స్‌లో మొదటి బహుమతి, సీనియర్ ఖో ఖో విభాగంలో రెండవ బహుమతి, అథ్లెటిక్స్ వంద మీటర్ల విభాగంలో భార్గవ్ అనే విద్యార్థి మొదటి బహుమతి దక్కించుకోగా, 200 మీటర్ల విభాగంలో కూడా భార్గవ్ ద్వితీయ బహుమతి దక్కించుకున్నాడు. బాలికల 400 మీటర్ల పోటీల్లో 9వ తరగతి చదువుతున్న నందిని మొదటి బహుమతి దక్కించుకోగా, షార్ట్ పుట్ విభాగంలో హర్ష అనే విద్యార్థినికి ద్వితీయ బహుమతి దక్కించుకుంది. తొలిసారిగా తమ పాఠశాలకు 8 బహుమతులు వచ్చాయని హెచ్‌ఎం జసింత తెలిపారు.




## 'కొంగజపం'తో అంగన్‌వాడీల నిరసన



మధిర, సెప్టెంబర్22ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్‌చేయాలని సిఐటియు, ఎఐటియుసి సంఘాల రాష్ట్ర జెఎసి పిలుపులో బాగంగా శుక్రవారం అంగన్‌వాడీలు తహశీల్దార్‌కార్యాలయం ఎదుట దీక్ష అనంతరం తెలంగాణతల్లివిగ్రహం వద్ద కొంగజపం'తో నిరసన వ్యక్తంచేసారు. ఈసందర్భంగా మధిర డివిజన్ ప్రాజెక్టు నాయకురాలు చావాపద్మ మాట్లాడుతూ ఎన్నోఏళ్ళుగా పనిచేస్తున్న తమకు కనీసవేతనాన్ని అమలుచేయడం లేదని, అదనపుపనికి అదనపువేతనాన్ని ఇవ్వడం లేదన్నారు. తమను పర్మినెంట్ చేయాలని, కనీసవేతనాన్ని రూ. 26వేలకు పెంచాలని గడిచిన 13రోజులుగా నిరసన దీక్షలను సమ్మెను కొనసాగిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదనవ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలంనర్సింహారావు, టౌన్‌కన్వీనర్ పడకంటిమురళి, వడ్రానపుమధు, అంగన్‌వాడీ టీచర్లు, మినీవర్కర్‌లు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ని కలిసిన లింగాల

మధిర, సెప్టెంబర్22ప్రభాతవార్త



బిఆర్ఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును శుక్రవారం హైదరాబాద్‌లో జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా మధిర నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న నంక్షేమపథకాల విషయమై వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గానికి సంబందించి అభివృద్ధిపనుల పురోగతిని వివరించిన ఆయన ప్రత్యేకదృష్టిసారించి నిధులను విడుదల చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.

## చెరువుమాధారం చేపల సొసైటీ డైరక్టర్‌లు వీరే

నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

అత్యంత ప్రతిష్టాత్మకంగా చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు శుక్రవారం జరిగిన ఎన్నికల పోటీలో 9మంది అభ్యర్ధులు డైరక్టర్‌లుగా ఎన్నికైనారు. వీరిలో చెరువుమాధారం గ్రామంకు చెందిన మహమ్మద్ ఖాసీం, బాలెబోయిన శేషయ్య, షేక్.తార, ఎడవల్లి వెంకమ్మ, రాయగూడెం గ్రామంకు చెందిన బోయిన బలరామమూర్తి, వెన్నబోయిన జనార్దన్, గొడుగు వెంకటరమణ, వెన్నబోయిన పృద్వీ, మంగాపురంతండాకు చెందిన తేజావత్ రాధాకృష్ణ ఎన్నికైనారు. వీరందరూ ఒకే ప్యానల్ నుండి డైరక్టర్‌లుగా పోటీ చేసి గెలుపొందారు. వీరిలో ఒకరు అధ్యక్షుడుగా, మరొకరు ఉపాధ్యక్షుడుగా, ఇంకొకరు కార్యదర్శిగా ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే, ఈ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి ఎన్నికను శనివారం నాటికి ఎన్నికల అధికారులు వాయిదా వేసారు. ఈ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో మొత్తం సభ్యులు 832 మంది ఉండగా 788 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎన్‌విఎస్ ప్రసాదు వ్యవహరించారు.




## కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది... ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేటేటి**

ములకలపల్లి, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) : కాంగ్రెస్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని...ఎన్నికల హామీలను తుచ తప్పకుండా నెరవేరుస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేటేటి నరసింహారావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలుచేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ప్రతినెలా



రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతుభరోసా పథకంలో ప్రతి ఏటా రైతు, కౌలురైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు రూ.500 బోనస్, గృహజ్యోతి పథకంలో ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లులేని వారికి ఇంటిస్థలం, రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, యువవికాసం పథకంలో విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత పథకంలో రూ.4వేల నెలవారీ పింఛను, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకాలను అమలుచేస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ సాక్షాత్తు ఈ ప్రకటన చేశారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఈ హామీలను తప్పక నెరవేరుతాయని స్పష్టం చేశారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసన ర్యాలీ

ములకలపల్లి, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) : ములకలపల్లి మండల కేంద్రంలో ఏపీ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కట్టం స్వామి పాల్గొని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రాజకీయ కక్షతో కుట్రపన్ని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారని, బాబు త్వరలోనే నిర్దోషిగా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీటీసీ తాటి తులసి, నాయకులు పర్వతనేని అమర్నాధ్, పువ్వాల మంగపతి, తాండ్ర ప్రభాకర్, గంగిశెట్టి సత్యం, మండల టీడీపీ అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, మాజీ ఎంపీపీ కేసరి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ భద్రం, ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, రవి, నందమూరి సురేష్, వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ అధ్యక్షులు కృష్ణ, చిన్న పుల్లయ్య, మాచినేని సత్యనారాయణ, అనుమోలు నర్సింహారావు, పువ్వాల జ్యోతి, శ్రీను, ప్రదీప్, నరుకుళ్ల రంగారావు, వసంతరావు, రాములు, రామారావు, శంకర్, టీడీపీ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, పార్థు, భానుకిరణ్, రామకృష్ణ, సుధాకర్, గొర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం గుండివారిగూడెం గ్రామానికి చెందిన భూక్యా శంకర్ అనే వ్యక్తి అక్రమంగా నాటుసారాను తరలిస్తుండగా దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై కేశవరావు సిబ్బందితో కలిసి సీతారాంపురం గ్రామశివారులో శుక్రవారం వాహనతనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి టీవీఎస్ ఎక్స్ఎల్ మోటార్ సైకిల్‌పై వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతుండగా అతనిని అదుపులోకి తీసుకుని తనిఖీలు చేశారు. అతని వద్ద 100 ఎం.ఎల్.150 నాటు సారా ప్యాకెట్‌లు ఉండటాన్ని గమనించి టీవీఎస్‌తో పాటు భూక్య శంకర్‌ను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లోకి తరలించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి తక్కువధరకు నాటుసారాను కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రంలో విక్రయిస్తున్నట్లు నిందితుడు పోలీసులకు తెలిపారు. దీంతో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ పంచాయతీ నీళ్లు అందివ్వాలి

**-సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన**

**-గ్రామపంచాయతీ ఈ.ఓకు వినతి**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీ, ఎల్బీజీ నగర్, ఆదర్శనగర్ కాలనీలకు గ్రామపంచాయితీ నీళ్లు వెంటనే అందివ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం నిర్వహించి గ్రామపంచాయితీ ఈవో కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ గత రెండు నెలలుగా గ్రామపంచాయితీ మోటర్లు చెడిపోవడంతో నీళ్ల రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిషన్ భగీరథ నీళ్లు అరా, కొరగా వచ్చినా సరిపోవడం లేదని అన్నారు. ప్రధానంగా జగదీష్ కాలనీ ఎల్బీజీనగర్ ఆదర్శనగర్ కాలనీలో పేద ప్రజలు నివాసం ఉంటున్నారని, సొంత మోటార్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం మోటార్లు రిపేరు చేయించి ప్రజలకు నీళ్లు అందించాలని..కాలనీలో సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుఖ్య రమేష్, సిపిఎం నాయకులు కే. సత్యం, సౌభాగ్యం, అనంతలక్ష్మి, కృష్ణవేణి, ఝన్సీ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల టేకుల చెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతుల కల్పనలలో లయన్స్‌క్లబ్ ముందు ఉంటుందని అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో అనేకమంది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అనేక రూపాలలో ప్రోత్సహించడం జరిగిందని గుర్తుచేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు లైన్స్ క్లబ్ ఎప్పుడు తోడ్పాటు అందిస్తూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్లిపెల్లి రంగారెడ్డి, కోన జయరాజు, పంజా సునీల్ కాంత్, హెచ్‌ఎం మాధవి, గంధం సునీత వరప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామివారికి రుద్రాక్ష వెండి మండపం బహుకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని తాతగుడిసెంటర్ నందు కొలువై ఉన్న దాసాంజనేయ స్వామివారికి భక్తులు శుక్రవారం రుద్రాక్ష వెండి మండపం బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సహకారంతో దాసాంజనేయ స్వామివారికి రుద్రాక్ష వెండి మండపం తయారు చేయించి అలంకరించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. సుమారు 50కేజీల వెండితో ఈ మండపం తయారు చేపించినట్లు కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాయిబాబు, కార్యదర్శి కటుకూరి హరిబాబు, సభ్యులు గంటా కృష్ణ, ద్రాక్షారామం శ్రీను, జి. లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఉదయం గోదావరి బ్రిడ్జి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద విజయలక్ష్మి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్‌కు చెందిన ముడిమాడుగుల జగదీష్ మోటార్ సైకిల్‌పై 10కిలోల గంజాయిని ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. మరో ఒకరు అంగోతు నిఖిల్ మోటార్ సైకిల్ దిగి పారిపోవడం జరిగింది. గంజాయి విలువ రూ.2లక్షలు ఉంటుందని పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**పూజలు నిర్వహించిన కటికోల వీరభద్రం దంపతులు**



**సాంప్రదాయ బద్దంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

కామేపల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన కామేపల్లి లోని శిర్డిసాయిబాబా మందిరంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఐదో రోజు నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా సెర్ప్ సిసి కటికోల వీరభద్రం, కవిత దంపతులు,కుటుంబ సభ్యులు పీటలపై కూర్చోడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మంద్రు పుల్లయ్య గురు స్వామి,పూజారి తాళ్లూరి జనార్ధన్ ,మేదర సరిత, భక్తులు పాల్గొన్నారు.

## సాయినగర్ గణేష్ మండపంలో కుంకుమపూజ

జనగామ టౌన్, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) : జనగామ జిల్లాకేంద్రంలోని సాయినగర్‌లో గణనాథుని నవరాత్రుల సందర్భంగా బొజ్జగణపయ్యకు శుక్రవారం అయ్యగారు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సాయినగర్‌కు చెందిన మహిళలు 50మంది హాజరై గణనాథునికి ప్రత్యేకంగా అలంకరణ చేసి దూప, దీప నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. ఈసందర్భంగా మహిళలు కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో గొట్టం రజిత, జాల సరిత, గోదల రమాదేవి, కందుల ఉమారాణి, ఎస్.సుజాత, కొత్తపల్లి శోభ, మన్నె వసంత, వై.సంధ్య, చిట్టిమల్లె సరోజన, డి.పూలమ్మ, దాసి సరోజన, కొత్తపల్లి మంజుల, ఎన్.ఈశ్వరీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సహాయం

తరిగొప్పుల, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) : మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో మంచినీళ్లపోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని రెయిన్‌బో యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి బియ్యం, నూనె నిత్యావసర సరుకులు అందచేశారు. ఈసందర్భంగా గ్రామానికిచెందిన ఆర్మీ జవాన్ నరేష్ బాధిత కుటుంబానికి సానుభూతికి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోగం అనూప్, వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్నగోని రవీందర్, కోఆర్డినేటర్ జొన్నగోని రాజు, సభ్యులు రాజేందర్, తరుణ్, అక్తర్ పాల్గొన్నారు.

## వినోభానగర్‌లో సైడ్ డ్రైయిన్

### ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)



మండలంలోని వినోభానగర్‌లో సైడ్ డ్రైయిన్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో ఇటీవల ఆర్అండ్‌బి అధికారులు నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. కాని సైడ్ డ్రైయిన్ లేకపోవడంతో వర్షం కురిస్తే వరద నీళ్ల నివాస గృహాల ముందు నిలుస్తున్నాయని చౌడమ్ మంగపలి రావు, కృష్ణారావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిముందు నీరు నిల్వడం వల్ల బయటకు రాలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు స్పందించి సైడ్ డ్రైయిన్ ఏర్పాటు చేయాలని నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు

### ఉద్యోగ భద్రత కల్పించాలి

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)



పంచాయతీ రాజ్‌శాఖ సాంకేతిక వ్యవస్థలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, పంచాయతీల్లో పని చేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అదనపు కలెక్టర్ మధుసూదన రాజుకు,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి, రమాకాంత్‌లకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని జిల్లాలోని జిల్లా ప్రాజెక్టు మేనేజర్లుగా పని చేస్తున్న 33 మందికి, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పంచాయతీలో పని చేస్తున్న 1,619 కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేయాలన్నారు.

## 28 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

ములకలపల్లి, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :

సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 28వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం మండల కార్యదర్శి బుగ్గా వెంకటనరసమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చి అనంతరం మాట్లాడారు. మార్చి 15న సీఎం కేసీఆర్ ప్రకటించిన జీవో 8 ప్రకారం పెంచిన రూ.2వేలు వేతనం ఇంతవరకు విడుదల చేయలేదని, వెంటనే పెంచిన వేతనాలను విడుదల చేయాలని, కొత్త మెనూకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని, కోడిగుడ్లుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీపై అందించాలని, కార్మికులకు గుర్తింపుకార్డులు, ప్రమాదబీమా, పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్‌కార్డులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయపాత్రకు అప్పగించడాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్‌సెక్షన్ 1ని అనుసరించి సెప్టెంబర్ 28 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంగం అంజమ్మ, భూక్యా కాంతి, ముదిగొండ అనసూర్య, సీత తదితరులు పాల్గొన్నారు.



## ఔట్‌సోర్సింగ్ హైస్కిల్డ్ సిబ్బందిని తీసుకోవడాన్ని వ్యతిరేకించిన టిబిజికెఎస్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్22 (ప్రభాతవార్త)



సింగరేణి హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నలుగురు ఔట్ సోర్సింగ్ కార్మికులను స్కిల్ లేబర్ కింద ఫైనాన్సు, మార్కెటింగ్ పర్చేస్ విభాగాల్లో రెండు సంవత్సరాలు పని చేయుటకు ఎన్ఐటి ద్వారా తీసుకోవాలని సింగరేణి యాజమాన్యం ప్రయత్నిస్తుంది. దీనిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఈ మేరకు ఆ సంఘం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. సింగరేణిలో అనేక మంది అనుభవజ్ఞులు ఉనననగ కంపెనీకి ఇలా తీసుకోవడం సరైంది కాదని, వీటిలో కూడా గతంలో చేసిన ప్రయత్నాలను మైనింగ్ సిబ్బంది, టిబిజికెఎస్ తిప్పికొట్టిన విషయం గుర్తు చేశారు. అదే పద్ధతిలో సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరి కూసన వీరభద్రం, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్‌కెగౌస్, ఎండి.సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, కె.నటరాజ్, జిఎం.స్ట్రక్చర్ మెంబర్ కేశవరెడ్డి, బి.రాజేశ్వరరావు, సెంట్రల్ కమిటీ మెంబర్సు పొదిలి శ్రీనివాసరావు, ఈ.మోహన్ రెడ్డి, జల్లి కిరణ్, నిమ్మల రాజేశ్వరరావు, నాయకులు వెజ్జాల శ్రీనివాస్, హనోక్ రాజ్, కొమురయ్య,భాను కమల్, స్పోర్ట్సు ఆర్డినేటర్ సాగర్, రాజశేకర్, వెంకటేశ్వర్లు, జనార్ధన్, త్రిపాటి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ నిరసిస్తూ భారీ ర్యాలీ

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్22 (ప్రభాతవార్త)



చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ కొత్తగూడెం పట్టణంలో పార్టీలకు అతీతంగా శుక్రవారం భారీర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ సుమారు 5వేల మందితో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు అరెస్ట్ రాజనయంగ విరుద్ధమన్నారు. అరెస్టును ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాగం




మాధవరావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కోనేరు సత్యనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ, మహిళలు, విద్యార్థులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

చండ్రుగొండ, సెప్టెంబర్22 (ప్రభాతవార్త)

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరె స్ట్ అప్రజాస్వామికమని అఖిల పక్ష నాయకులు ముక్త కంఠంతో ఖండిం చారు. చండ్రుగొండ ప్రధాన సెంట ర్‌లో చంద్రబాబు అరెస్టును నిరసిసూనత నల్ల బ్యాడ్జీలతో టిడిపి, బిఆర్ఎస్, సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్షలతో ఎపిలో ప్రతిపక్ష పార్టీ నాయకున్ని అరెస్ట్ చేయడం సరైన చర్య కాదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు వారాధి సత్యనారాయణ, కొదుమూరి సత్యనారాయణ, దారా బాబు, మేడా మోహన్‌రావు, భూపతి రమేష్, చిన్నబ్బాయి, నల్లమోతు వెంకట నారాయణ, వంకాయలపాటి బాబురావు, పాల్గొన్నారు.




## మహిళా బిల్లు చారిత్రాత్మకం

### కొత్తగూడెంలో బిజెపి భారీ ర్యాలీ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)



దేశంలో మహిళా సాధికారతకై మరో ముందడుగు పడిందని, ఇది చారిత్రాత్మకమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.రంగాకిరణ్ అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేసిన మోడికి కృతజ్ఞతలు తెలుపుతూ కొత్తగూడెంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఓల్డు బస్‌డిపో నుంచి గణేష్ టెంపుల్ మీదుగా సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీసు సర్కిల్, అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, ఎస్సీమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాసరావు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరాం, కోశాధికారి జల్లారపు శ్రీనివాస్, కటికల రంజిత్, రాపాక రమేష్, జటంగికృష్ణ, సందీప్, వరలక్ష్మి, రమాదేవి, సమ్మక్క, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి కుంకుమ పూజ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త)



ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లు పద్మ, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసిల దంపతుల ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా 101 తామరపూలతో పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పావని, కుమారి, పద్మ, లావణ్య, జ్యోతి, విజయలక్ష్మి, శైలజ, నీరజ, కళ్యాణి, యషిక, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## మోడి చిత్రపటానికి పాలాభిషేకం

జూలూరుపాడు, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

బిజెపి జూలూరుపాడు మహిళా మోర్చా అధ్యక్షురాలు భూక్యా కవిత ఆధ్వర్యంలో జూలూరుపాడులో ప్రధాని నరేంద్ర చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొమ్మినేని వీణ, నరసనేని శిరీష, సిరిపురపు సత్యవతి, నాగమణి, సావిత్రి, స్వరూప రాణి, ఆశాకుమారి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- సమిష్టిగా కృషిచేయాలి**
**- మణుగూరు బీఆర్ఎస్ బూత్‌సమన్వయకర్తల సమావేశంలో ప్రభుత్వవిప్ రేగా**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 : ప్రతిఒక్కరు బీఆర్ఎస్‌పార్టీ విజయానికి సమిష్టిగా కృషిచేయాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌస్ నందు మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ బూత్ సమయన్వయకర్త ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మునుపెన్నడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ ఎన్నోరకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని, తొమ్మిదిన్నర ఏళ్లేగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రతిఒక్క కార్యకర్త విస్తృతంగా గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతిఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో గెలుపేలక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, యూసఫ్‌షరీఫ్, నూకారపు రమేష్, ఎడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మహిళాభివృద్ధికి సిఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే వనమా**

పాల్వంచ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త
మహిళల అభివృద్ధికై అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు దక్కిందని, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాల్వంచలో కిన్నెర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రైతులకు సుమారు రైతులకు సుమారు రూ.10 లక్షల వ్యయంతో వ్యవసాయ పరికరాలను అద్దెకు ఇచ్చే కేంద్రం పథకాన్ని వనమా ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు, వైద్య ఆరోగ్యం , పోషణ, అభియాన్, మండల సమాఖ్యల ద్వారా సమాజిక పెట్టుబడి నిధి, స్త్రీనిధి, సబ్సిడిపై అనేక యూనిట్లు వంటి పథకాలు చేపట్టారన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వనమా కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్టు మేనేజర్ ఎన్.రాంబాబు అధ్యక్షతన వహించగా వనమా రాఘవేంద్రరావు, డిసిఎంఎస్ వైస్ చైరమన్ కొత్వాల శ్రీనివాసరావు,వ జడ్పిటిసి బరపాటి వాసుదేవరావు, తహసీల్దార్ నాగరాజు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డిపిఎం రమాకాంత, సునందన్, ఎపిజివిబి మేనేజర్ దిలిప్ శుక్లా, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.కుమారి, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు మల్లెల శ్రీరామమూర్తి, కొత్వాల సత్యనారాయణ, రమణమూర్తి, నాయుడు, కాల్వ ప్రకాశరావు, దాసరి నాగేశ్వరరావు, సిసి మురళీ, శ్రీను, రవి, పద్మ, అకౌంటెంట్ నాగరత్నం, విఒఒలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంఘాలు మెరుగుపడేందుకు ఉత్సవాలు దోహదం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా**

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్22 ప్రభాతవార్త
పండుగలు, ఉత్సవాలు ప్రజాసంబంధాలు మెరుగు పడేందుకు దోహద పడతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఉత్సవకమిటీ ఆహ్వానం మేరకు పట్టణంలోని 28వ వార్డు నెహ్రూ బస్తీ, రైల్వే లైన్ ఏరియాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. గణేష్ ఉత్సవాలు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజల మధ్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలు మరిచిపోకుండా నేటి యువత ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు దాసరి శ్రీనివాస్, రాధరపులింగేష్, యశ్వంత్, స్టాలిన్, వేణు గోపాలచారి, అంటోని పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



**- మణుగూరు ఏరియా నర్స్‌కాలనీలో గణేషునికి ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక పూజలు**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 : ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం మణుగూరు ఏరియా నర్స్ కాలనీలో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో శ్రీవిఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీవిఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు, ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై నీలిజెండా ఎగురవేస్తాం

**అగ్రవర్ణాల పెత్తనానికి ఓటుద్వారా బుద్ధి చెప్పాలి**
**బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

ఖమ్మం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో ఖమ్మం గడ్డమీద నీలిజెండాను ఎగురవేసి తీరుతామని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. అంబేద్కర్ భవనంలో జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహు అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కామేష్ మాట్లాడుతూ 90 శాతానికి పైగా ఉన్న బిసి, దళిత, గిరిజన, మైనార్టీ బహుజన వర్గాలను కాదని, ఖమ్మం నియోజకవర్గంలో 2004 నుంచి అగ్రవర్ణాల పెత్తనం సాగుతుందని అన్నారు. అగ్రవర్ణాల వారే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని, ఈ సాంప్రదాయాన్ని చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. బహుజనులు కేవలం జెండాలు మోసేందుకే ఉన్నారని, అగ్రవర్ణ ఆధిపత్యం పార్టీల అహంభావమని దాన్ని ఖమ్మం గెలుపుతో చెరిపేయాలన్నారు. బిఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌ను ప్రకటించాక ప్రజల ఆలోచనా విధానం మారిందన్నారు. తెలంగాణలో అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని ఇక మీదట కొనసాగనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మేకతోటి పుల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోహన్, కోశాధికారి సుభాని, జిల్లా మహిళా కన్వీనర్ బానోతు రజిని, జిల్లా కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, బానోతు రాంబాబు పాల్గొన్నారు.

# క్రీడలతో నూతనోత్సాహం

**- మణుగూరు ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ క్రీడాపోటీల్లో ఎస్వోటూ జీఎం కృష్ణయ్య**




మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 : క్రీడలు నూతనోత్సాహాన్ని కలిగిస్తాయని సింగరేణి సంస్థ యాజమాన్యం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి ఉద్యోగక్రీడాకారులు కంపెనీస్థాయిలో కాకున్నా కోలిండియాస్థాయిలో ప్రతిభను చూపి సింగరేణి సంస్థకు గుర్తింపు తేవాలన్నారు. ప్రతిఒక్కరు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, యూనియన్ల నాయకులు వి.ప్రభాకర్‌రావు, ఎం.ఈశ్వర్, నరేష్, ప్రసాద్, జాన్, కిషన్, ఏరియా అధికారులు వీరభద్రుడు, ఎండీ.మదార్‌సాహెబ్, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.




# అసంక్రమణ వ్యాధుల వివరాలు యాప్‌లో పొందుపరచాలి

**డేటా ఎంట్రీ ఆపరేటర్లు శ్రద్ధ వహించాలి**

**మిషన్ ఇంద్రధనస్సు లక్ష్యాలను పూర్తి చేయాలి**

**డిఎం అండ్ హెచ్‌వో డా॥ మాలతి**





**ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు డేటా ఎంట్రీపై అవగాహన కల్పించారు. అసంక్రమణ వ్యాధుల 3రౌండ్ స్క్రీనింగ్ యాప్‌లో రోగి వివరాలు ఏలా ఎంట్రీ చేయాలో అనే అంశంపై శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ బి మాలతి మాట్లాడుతూ... కొత్త యాప్‌లో వివరాలను ఏలా అప్ డేట్ చేయాలో శిక్షకుల నుంచి తెలుసుకొని డౌట్స్‌ని నివృత్తి చేసుకోవాలని చెప్పారు. అలాగే మిషన్ ఇంద్రదనస్సు కార్యక్రమం లక్ష్యాలను సాధించాలని, రోటీన్ ఇమ్యూనేసెషన్ లో కూడా వెనుక బడి యున్నామని దానిని కూడా పెంచే విధంగా చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాలు, మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని, వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని చెప్పారు. అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డా॥ వి సుబ్బారావు మాట్లాడుతూ.... కొత్త యాప్ పట్ల జాగ్రత్తగా చూసి అన్ని కాలమ్స్ ఏలా నింపాలో చెపుతారని వచ్చే నెల 6వ తేదీ నుండి అప్ లోడ్ చేయాలని, అలాగే ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భవ హెల్త్ అకౌంట్ (అభా) కార్డును క్రియేట్ చేయాలని తద్వారా ఈ యాప్‌ను ఎంట్రీ చేయాలని కోరారు. తదానంతరం శిక్షకులు డా॥ బాలకృష్ణ,నాగరాజు, కృష్ణమోహన్ యాప్ గురించి వివరించి, ప్రతి ఒక్కరితో ప్రాక్టికల్‌గా ఎంట్రీ చేయించి వారి అనుమానాలను నివృత్తి, చేశారు. అనంతరం మిషన్ ఇంద్రదనస్సు, వ్యాధి నిరోధక టీకాల అమలును ఎఎన్ఎమ్‌లు, యు విన్ యాప్‌లో ఆన్ లైన్ ఏలా చేయాలో డా॥నిఖిల్ వివరించారు. ఇక నుండి ఈ యాప్‌లో పిల్లలకు అందించిన ప్రతి వ్యాక్సిన్ యాప్‌లో ఆప్ డేట్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికార్లు డా॥ సైదులు, డా॥ ప్రమీల డెమో జి సాంబశివరెడ్డి, ఎన్‌సీడీ కో ఆర్డినేటర్‌లు సత్యనారాయణ, మురళి, సిబ్బంది పాల్గొన్నారు.



## నవరాత్రి ఉత్సవాల్లో కుంకుమ పూజలు

**ప్రభాతవార్త ఖమ్మం, సెప్టెంబర్ 22 :**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 5వరోజు శుక్రవారం ఘనంగా కుంకుమ పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు గణేశ్ ఉత్సవకమిటి ఆద్వర్యంలో మహిళలకోసం కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు నగరంలోని చైతన్యనగర్ మార్గంలో చందమామా అపార్ట్‌మెంట్ లో నివసిస్తున్న మహిళా భక్తులు పాల్గొని పూజలు జరుపుకున్నారు. తొలుత వినాయకునికి చండమామా అపార్ట్‌మెంట్ కమిటి అసోసియేషన్ ఆధ్వర్యంలో కూచిపుడి మధు, అజిత దంపతులు పూజలు చేశారు. పురోహి తులు బ్రహ్మశ్రీ జూకంటి ఆదికేశవశర్మ కుంకుమ పూజ జరిపించారు.

# 52వ డివిజన్‌లో డ్రైడే ఫ్రైడే



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
52వ డివిజన్‌లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. థాంక్యూ ఈడీస్ ఈజిప్టే అనే దోమకాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని, నవజాత శిశువులు , గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ కలిగియున్నవారికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు. ప్రతి మంగళ, శుక్ర వారాలు డ్రై డేలుగా పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలోఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసీ, శుభ్రంగా కడిగి, ఆరబెట్టిన తరువాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడీస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కమిషనర్ తెలిపారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని, పాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల వృద్ధిని కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, సానిటరీ జవాన్, శానిటరీ ఎస్ఐ పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : పీఓడబ్ల్యూ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది 12 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న సమ్మె శిబిరాన్ని పీఓడబ్ల్యూ ప్రతినిధి బృందం శుక్రవారం సందర్శించడం జరిగింది. వారి సమ్మెకు మద్దతుగా వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.శిరోమణి, జిల్లా అధ్యక్షులు జి.లలిత, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మంగతాయి, జిల్లా నాయకులు శోభ తదితరులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సమ్మెను విచ్చిన్నం చేయడం కోసం అక్రమంగా అరెస్టులు చేస్తూ అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. పాలకులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారే తప్ప వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని వారు ఆరోపించారు. వెంటనే శాఖ మంత్రి జోక్యం చేసుకొని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. లేని పక్షంలో వారికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## బ్యాంకు సంబంధించిన డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా గ్రౌండింగ్ చేయాలి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**



**భద్రాచలం ప్రభాతవార్త:**
2020-21 సంవత్సరమునకు గాను ట్రైకార్ రుణాలకి సంబంధించిన లబ్ధిదారుల బ్యాంకు సంబంధించిన డాక్యు మెంటేషన్ తప్పనిసరిగా గ్రౌండింగ్ చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ సంబంధిత బ్యాంక్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఐదు మండలాలకు సంబంధించిన బ్యాంక్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ట్రైకర్ రుణాలకు సంబంధించిన లబ్ధిదారులు డాక్యుమెంటన్ విషయంలో జాప్యం జరుగుతున్నందున లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతు న్నారని, అందుకు వచ్చే మంగళవారం, బుధవారం అశ్వరావుపేట, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, మొలకలపల్లి, టేకులపల్లి మండలాలకు సంబంధించిన లబ్ధిదారుల యొక్క 185 మంది బ్యాంకు సంబంధించిన డాక్యుమెంటేషన్ గ్రౌండింగ్ చేయడానికి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే 344 మందికి రుణాలకు సంబంధించిన సబ్సిడీ శాంక్షన్ అయిందని, మొదటి విడతగా 185 మంది లబ్ధిదారులకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని, అందుకు సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, బ్యాంక్ అధికారులు, ఏపీఎంలు, ఈ లబ్ధిదారులను తప్పకుండా క్యాంపుకు వచ్చే విధంగా చూడాలని, లబ్ధిదారులను గుర్తించి తీసుకొని రావడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే ఎంఎస్ఎంఏ యూనిటీ సంబంధించిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంఓల ఎస్ఓ సురేష్‌బాబు, ఎల్‌డిఎం రామిరెడ్డి, ఏజీఎం వెంకటేశ్వర్లు, చీఫ్ మేనేజర్ రవిశంకర్, బ్రాంచ్ మేనేజర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# డ్రైనేజీ పనులను పరిశీలించిన ప్రభుత్వవిప్ రేగా

అశ్వాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.

మండల పరిధిలోని మొండికుంటలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను గురువారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పరిశీలించారు. పనుల నిర్మాణంపట్ల స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రం ముందడుగు వేస్తుంద న్నారు. పినపాక నియోజకవర్గం ఏజెన్సీ అభివృద్ధికోసం కేసీఆర్‌తో చర్చించి వేలకోట్ల నిధులను మంజూరు చేయించి గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. మొండికుంట సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ కాసరబాద సందీప్ పాల్గొన్నారు.

## క్వారీ రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఓసీల క్వారీ రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అక్కడ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నిసమస్యలను ఏరియా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు. తొలుత మేనేజర్ సురేష్‌కుమార్‌ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, కాపా శివాజీ, సీహెచ్‌వీ.రెడ్డి, అశోక్, బుద్దా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. కట్టుమల్లారం, గనెబోయినగుంపు, ముత్యాలమ్మనగర్ తదితర గ్రామాలలో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డాక్టర్ అనూష, రాంప్రసాద్, వెంకటలక్ష్మి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన ఎఫ్ఆర్‌వో రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 :

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు అశ్వాపురం ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ సిద్దబోయిన రమేష్ కలిశారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎఫ్ఆర్‌వో ద్వాలియా పాల్గొన్నారు.



## శ్రీఉజ్జాయినీ మహంకాళేశ్వరునికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 :



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి సుధారాణి శుక్రవారం మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జాయినీనగరం రుద్రసాగర్‌లో శ్రీఉజ్జాయినీ మహంకాళేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. అట్టం లక్ష్మణ్‌రావు, జయలక్ష్మి, రామయ్య, స్వేత, క్రాంతికుమార్, సంగీత్, యశ్వంత్‌సాయి, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు హేయనీయం

మణుగూరు రూరల్,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



జర్నలిస్టులపై దాడులు చేయడం హేయనీమని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) మణుగూరు డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్,మణుగూరు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కృష్ణమోహన్‌లు అన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసిన వారు ఎంతటి వారేనా కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం మణుగూరు సిఐ.బాలాజీ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి విలేకరిపై ఆర్ఎంపి డాక్టర్ తన అనుచరులతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాజానికి నిష్పక్షపాతంగా సేవలందింస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం దారుణమన్నారు. వార్తల్లో నిజం లేకుంటే ఖండించే హక్కు ఉన్నదని లేదా చట్టాన్ని ఆశ్రయించాలే గానీ ఇలా భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమన్నారు. ఈ చర్య ముమ్మాటీకి పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమే అన్నారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి శ్రీహరి,డివిజన్ కమిటీ సభ్యులు షాబీర్‌పాష,దాసరి వెంకట్,భోగా ఓదేలు,రాజయ్య,కృష్ణప్రసాద్,రమేష్,కర్నే బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఒంటరి మహిళలకు ఐటీసీ బంధన్ చేయూత

అశ్వాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.

మండలంలోని పేద ఒంటరి మహిళలకు చేయూత,వారు స్వంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు సారపాకలోని ఐటీసీ బంధన్ సంస్థ గురువారం నాలుగు చక్రాల బండ్లను అందజేసింది. గతవారం ఒక్కొక్కరికి 8500రూపాయలు చెల్లించింది. ఈ సందర్భంగా బంధన్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ఒంటరి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు బంధన్ చేయూతనిస్తుందని తెలిపారు. ఈ కార యక్రమంలో ఎడిఎస్‌సి సభ్యులు,బ్రాంచ్ సిబ్బంది వేణు,అశోక్,సాయి లబ్దిదారులు పాల్గొన్నారు.

## సాయినాధుని ఆలయంలో అన్నదానం

అశ్వాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.

మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ నలగట్ల సత్యప్రకాష దంపతులు నిర్మించిన షిర్డి సాయినాధుని ఆలయంలో గురువారం అడ్వకేట్ రావిలాల రామారావు,ఫిజిక్స్ లెక్చరర్ రాధానాగిని వారి కుమార్తెలు హిరణ్యశ్రీ,సాయిసంవిత,నేహాశ్రీలచే అన్నదానం కార యక్రమం నిర్వహించారు. ఈ కార యక్రమంలో భక్తులు కాలనీవాసులు అధికసంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సత్యప్రకాష్ మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న మరియు సహకరిస్తున్న ప్రతిఒక్కరి కుటుంబసభ్యులకు సాయినాధుని ఆశీస్సులు వుండాలని కోరుకుంటున్నానని, ఆలయంలో చేదోడువాదోడుగా సహకరిస్తున్న కమిటిసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇసంపల్లి నర్సింహారావు, కృష్ణ,కొమ్ము రాంబాబు,గొల్లపల్లి నరేష్‌కుమార్,గద్దల చైతన్య, ఇసంపల్లి లింగన్న,అశోక్,ఐలపాక వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



కరకగూడెం,ప్రభాతవార్త:

మండలంలోని అనంతారం పంచాయితీ శుక్రవారం కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ దుర్గా నరేష్ ఆద్వర్యంలో చిలకల సింగారంలో గ్రామంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో జలుబు,దగ్గు జ్వరం,వ్యాధులకు చెందిన సుమారు 80 మందికి పరీక్షలు నిర్వహించి అందరికి సాదారణ జ్వరం అని నిర్ధారించారు. అనంతరం అందరికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డా.నరేష్ ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతున్నవారు ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధవహించాలని తెలిపారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా ఉంచుకోవాలని,వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని తెలిపారు. పిహెచ్‌సీ సిబ్బంది పాల్గోన్నారు..

## కలెక్టరేట్ ముందు ధర్నా, నిరసన

భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ విషయంలో నమ్మక ద్రోహం చేస్తున్న రాజకీయంగా బొందపెడుతామని ఎంఆర్‌పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నమ్మక ద్రోహానికి మారుపేరుగా మారిందని, పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుండా జాప్యం చేస్తుందని ఆరోపించారు. కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టగా అదే విధంగా ఎస్సీ రిజర్వేషన్ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెట్టకుండా ఏ విధంగా కిషన్‌రెడ్డి తెలంగాణలో పర్యటిస్తారో చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాద్యక్షులు దోర్నాల రాజేందర్, నియోజక వర్గ ఇంచార్జీ అంతడుపుల సురేష్, ఇంచార్జి గాజుల బిక్షపతి, మొలుగూరి మొగిలయ్య, కల్లెపల్లి కుమార్, సిలివేరి పవన్, బొక్క రవిశంకర్, పోశాల విఘ్నేష్, మంద కిరణ్, ఎర్ర బద్రయ్య, దుప్పటి క్రిష్ణ, సంజీవ్ తదితరులు పాల్గోన్నారు.

## చట్టవ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు



మరిపెడ, సెప్టెంబర్22, ప్రభాతవార్త
డివిజన్ పరిధిలోని ప్రజలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూరు డీఎస్పి జి.వెంకటేశ్వర బాబు ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని కస్నాతండలో మరిపెడ సిఐ ఎల్.రాజు ఆధ్వర్యంలో ఉదయం 5.30గంటల నుండి 7.30గంటల వరకు ప్రతి ఇంటిని క్షున్నంగా తనిఖీ చేసి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 10క్వింటాళ్ల రేషన్‌బియ్యం, 25బైకులు, 5లీటర్ల గుడుంబా, 50కేజీల నల్లబెల్లం, రూ.20వేల విలువ చేసే మద్యం బాటిళ్ల స్వాధీన పరుచుకున్నామన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాలతో పాటు తండాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమన్నారు. ప్రతి గ్రామంలో దొంగతనాలు చేసే వారు ఉంటారని వారిని ప్రజలు ప్రొత్సహించోద్దని అన్నారు. ఈ తనిఖీల్లో తొర్రూరు సిఐ, సబ్‌డివిజన్ పరిఃలోని పదిమంది ఎస్సైలు, సుమారు 45మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమానికి అధిక నిధులు



మరిపెడ, సెప్టెంబర్22, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమానికి సిఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయించి వారు ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మైనార్టీలకు ఉచిత కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో వినూత్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత్ విద్యుత్, కేసీఆర్‌కిట్, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ఏ రాష్ట్రంలోనైనా అమలు చేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ప్రజల కోసం పాటుపడుతున్న సిఎం కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి.ఎస్ రవిచంద్ర, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపాలిటి చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, తహశీల్దారు సైదులు పాల్గొన్నారు.

## ప్లాంట్ లిపిడ్స్ ప్రైవేట్ కంపెనీలో కెమిస్ట్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

మహబూబాబాద్, సెప్టెంబర్22, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లాలోని మన్నెగూడెంలో ఉన్న ప్లాంట్ లిపిడ్స్ ప్రైవేటన లిమిటెడ్ కంపెనీ యందు కెమిస్ట్ పోస్టుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్.డి.యస్.వి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 23న సమీకృత జిల్లా కార్యాలయాల భవనం ఉపాధి కార్యాలయంలో బయోడెటా సమర్పించాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలి

మరిపెడ, సెప్టెంబర్22, ప్రభాతవార్త
ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని మరిపెడ ఎస్సై ఎండి మౌలానా అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ సునీతసత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవంలో భాగంగా మహిళలకు కుంకుమపూజ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వారి చేతుల మీదుగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దైవభక్తి కలిగి ఉన్నప్పుడే ప్రశాంతమైన జీవితాన్ని గడుపవచ్చన్నారు.

## పంచాయతీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



బోనకల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
మండలంలో పని చేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంపిడిఓకు, పంచాయతీ అధికారికి ఆపరేటర్లు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో పని చేస్తున్న 1619 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఆరోగ్య బీమా కల్పించాలని, ఉద్యోగుల్లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరిక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు పరిష్కరించని పక్షంలో ఆపరేటర్లు సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు గిరా తిరుపతిరావు, కన్నెపోగు ఆశోక్ కుమార్, సయ్యద్ మహ్మద్ ఆలీ, మదుపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్, చైల్డ్ రైట్స్‌పై అవగాహన



బోనకల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త
మండలంలోని రావినూతల గ్రామ రైతు వేదికలో పాఠశాల విద్యార్థులకు హ్యూమన్‌రైట్స్, చైల్డ్ రైట్స్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. క్లబ్ లీడర్స్ కి పీపుల్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవేకెనింగ్, పారా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్, చింతకాని మండలాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. హక్కులు అంటే ఏమిటి, లీడర్లకు ఎలాంటి లక్షణాలు ఉండాలి, పిల్లలు ఏ హక్కులు కలిగిఉండాలి, ఏ హక్కులు ఉండ కూడదు, వివక్షత జెండర్ ఈక్వాలిటీ, బాలలకు ఉన్న చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ, అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు అనే అంశాలపై హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైన్‌వ కోఆర్డినేటర్ ఆనంద్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఎంఅండ్ఇ కో ఆర్డినేటర్ అంబేద్కర్, ఎపి కో ఆర్డినేటర్ రమేష్,తెలంగాణ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, సౌజన్య, ఉదయ్‌కుమార్, రెండు మండలాల్లో ఉన్న జడ్పి మెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

పినపాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
ఆళ్లపల్లి పత్రికా విలేకరిపై దాడిని ఖండిస్తూ పినపాక మండల జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రికా విలేకర్లపై దాడులు అమానుషమని అన్నారు. ఆళ్లపల్లిలో వార్తలు రాసిన ఓ పత్రికా విలేకరిపై దాడికి ఖండిస్తూ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూర శంకర్, నసపా భరత్, శ్రీరామ్ బృహస్పతి, కట్టా శ్రీనివాసరావు, కీసర సుధాకర్ రెడ్డి, మహేష్ రెడ్డి, అత్తె లక్ష్మణ్, గంగాధర్ రెడ్డి, బోడ లక్ష్మణ్, కోటి, దిలీప్, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళ

మహబూబాబాద్, సెప్టెంబర్22, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 25న మెగా జాబ్ మేళ నిర్వహించనున్నట్లు డిఆర్‌డిఏ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ అధికారి మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి కల్పనలో భాగంగా 80ప్రముఖ కంపెనీలలో నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పదవ తరగతి నుండి పిజి, ఐటిఐ, డిప్లొమా, బి.టెక్, యంబిఏ/యంసిఏ, ఎ.యన్‌యం/జిఎన్‌యం, నర్సింగ్ విద్యార్హతల కలవారు ఈ నెల 25న తమ బయోడెటా, పాస్‌ఫోటోలు, విద్యార్హతల ధృవపత్రాల జిరాక్స్ కాపీలతో జిల్లాలోని తొర్రూరులో గల రామ ఉపేందర్ గార్డెన్‌లో జరిగే జాబ్‌మేళలో పాల్గొనాలని సూచించారు.




## గణేష్ మండపాలను సందర్శించిన చైర్మన్



ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్ ప్రభాతవార్త22:
పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొల్పిన గణేష్ మహారాజులను మున్సిపల్ చైర్మర్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,తోటి కౌన్సిలర్లు శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగ గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యాక్రమాలనుఅయన ప్రారంభించారు.ఈ కార్యాక్రమాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మర రాజేందర్,పులిగండ్ల మాధవ్‌రావు,కౌన్సిలర్లు నవీన్,జేకే శ్రీను,కటకం పద్మావతి,కుమ్మరి రవీందర్,మొగిలి లక్ష్మి,వారా రవి,బిఆర్ఎస్ నాయకులు యలమద్దిరి రవి,మెరుగు కార్తీక్,నాయిం,సుధాకర్,మహేష్,లలిత్,తాజ్ తదితరులు పాల్గొన్నారు

## డిపార్టుమెంట్ క్రీడలు ప్రారంభం



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త22
ఇల్లందు సింగరేణి ఏరియాలో డబ్ల్యూపీఎస్ అధ్వర్యంలో డిపార్టుమెంటల్ క్రీడలు ప్రారంభమయ్యాయి.ఈ క్రీడలను శుక్రవారం ఎస్ఓటు జజిఎం మల్లారపుమల్లయ్య ప్రారంభించారు సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వానికి శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకమైన శిక్షకులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.క్రీడలు పూర్తిగ స్నేహపూరితమైన వాతవరణంలో కొనసాగలన్నారు.ఏరియా,రీజనల్ స్థాయిలోప్రతిభ కనబర్చిన క్రీడాకారులను కోల్ ఇండియా స్థాయిలోకి సైతం పంపిచనున్నట్లు తెలిపారు.ఈ కార్యాక్రమంలో డివైజిఎం కృష్ణ,స్పోర్ట్స్ కార్యదర్శిస్వరూప్,యూనియన్ నాయకులు రంనాథ్,సారయ్య జగన్నాథం,సైదులు తదిరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ టీచర్లకు ఉద్యోగ భద్రత కలిపించాలి



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త22:
అంగన్‌వాడీ టీచర్లకు,ఆయలకు ఉద్యోగ భద్రత కలిపించాలని మాజీ ఎమ్మెల్యే,ప్రజాపంథ నాయకుడు గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అనేక దశాబ్దాలుగా అంగన్‌వాడీ టీచర్లు చాలిచలన వేతనంతో వెట్టి చాకిరీ చేస్తున్నరన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వీరిపట్ల వివక్షత చూపుతుందన్నారు ఇతర రాష్ట్రాల్లో వీరికి రూ.20వేలకు పైగా ఉందన్నారు.తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని వీరికి న్యాయం చేయాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అయన వెంట నాయిని రాజు,యాకుబ్ షావలి,వెంకన్న,ఆర్ఎస్ బోస్,కిరణ్,కాపంటి పృధ్వీ తదితరులు పాల్గొన్నారు

# చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి:ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తూ మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో



జరుగుతున్న జోనల్ స్థాయి ఆటల పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన విజేతలకు బహుమతులు, మెడల్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ



విద్యార్థులను ప్రోత్సహిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఒలంపిక్స్ లో మెడల్ సాదించిన వారందరిని గౌరవించి క్రీడల పట్ల యువతకు ఆసక్తి కలిగేలా చేశారని అన్నారు. అంతే కాకుండా ప్రతీ ఒక్క పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందజేస్తుందని అన్నారు. ప్రతీ ఒక్క అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో మెడికల్ కళాశాలలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే కావడం గర్వకారణమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైస్ ఎంపిపి



చిట్లూరి ఫణీంద్ర, చాంబర్ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, దమ్మపేట ఎంఇఓ కీసరి లక్ష్మి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## సొసైటీ కార్యాలయంలో యూరియా పంపిణీ

*దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉన్న దృష్ట్యా విశాల సహకార పరపతి సంఘం కార్యాలయంలో యూరియాను రైతులకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్, దమ్మపేట సొసైటీ చైర్మన్ రావు జోగశ్వరరావు తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు తమ ఆధార్ కార్డులను తప్పనిసరిగా వెంట తీసుకొచ్చుకోవాలని ఒకొక్క రైతుకు రెండు బస్తాలు మాత్రమే ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోగేశ్వరరావు కోరారు.

## మోడల్ కాలనీలో అన్నదానం



*దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దమ్మపేట మోడల్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదానం నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గత ఐదు సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, గణపతి నవరాత్రుల ఉత్సవాలు ప్రజలలో భక్తి భావాలకు, తద్వారా మానవ సంబంధాలు మెరుగుపడేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, ప్రదీప్, ప్రసాద్, గట్ల సతీష్, తాతారావు, కిరణ్, ఆదినారాయణ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదాన ం



*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*

గణపతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గణేష్‌మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని వడ్డెర బజార్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద, కోనేటి బజార్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వడ్డెర బజార్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. మండపాల వద్ద జరిగన అన్నదాన కార్యక్రామల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## మినీ డిఎస్సీ వద్దు.. మెగా డిఎస్సీ కావాలి

### ఆదివాసీ నిరుద్యోగ జెఎసి నాయకుల డిమాండ్



*దమ్మపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మినీ డిఎస్సీ కాకుండా మెగా డిఎస్సీ విడుదల చేయాలని ఆదివాసీ నిరుద్యోగ జెఎసి నాయకులు కుంజా చినబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ కోటి ఆశలతో ఎదురు చూసిన నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లాలో ఆదివాసీ నిరుద్యోగులే ఎక్కువగా ఉన్నారని కాని ప్రభుత్వం విడుదల చేసిన ఖాళీల వివరాలు ప్రకారం 185 ఉండగా కేవలం 17 చూపించారని అన్నారు. జీవోనెంబర్ 3ని ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఐటిడిఎల ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. జీవోనెంబర్ 3 పునరుద్ధరనకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ ప్రజా ప్రతినిధులందరూ ఆదివాసీ నిరుద్యోగుల పక్షాన నిలబడాలని కోరారు. పాలక ప్రభుత్వం ఆదివాసీల పట్ల సవతితల్లి ప్రతేమను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మడకం ప్రసాద్, సోయం వెంకటేశ్వరావు, వెలకం బాబూరావు, కుర్సం చిన్నరాజు, వంకా ప్రశాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలి



*కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించాలని బిజెపి ఇల్లందు నియోజకవర్గ నాయకులు, విద్యావేత్త బోడ పుణ్యానాయక్ డిమాండ్ చేశారు. శుక్రువారం మండల కేంద్రమైన కామేపల్లిలో జరిగిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు, బీసీ బంధు, ఇళ్లు ఆ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని అలా కాకుండా అర్హులైన వారందరికీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలను కలుషితం చేసిందని అవినీతి అక్రమాలు పెరిగాయని విద్య, వైద్యం పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పై దశల వారీగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం స్థాపన బిజెపి పార్టీకే సాధ్యమవుతుందని రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోని వస్తుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు పట్టు వదలని విక్రమార్కుల్లా పనిచేస్తూ పార్టీని బూతు స్థాయి నుండి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు, ఆర్‌కెపురం సర్పంచ్ జర్పుల రామారావు, జిల్లా సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, భాగం రంగారావు, మండల నాయకులు ఆంగోత్ భాస్కర్, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



*కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*

తరుణ వ్యాధుల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు. కామేపల్లి మండలం ముచ్చర్లలోఫ్రైడే -డ్రైడే కార్యక్రమంలో లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, ఏఎన్ఎం చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న వగ్గెల పూజ



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వడ్డెర బజార్‌లో జరుగుతున్న వరసిద్ధి వినాయక స్వామి గణపతి ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ పాల్గొన్నారు. శుక్రవారం స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమెతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*

పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. డిఎల్‌డిఎ వైద్యపశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పంచాయతీ సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి ప్రారంభించారు. అనంతరం పశువైద్యాధికారిని డాక్టరన స్వప్న పశువులకు గర్భకోస చికిత్సలు చేశారు. అదే విధంగా దూడలకు నట్టల నివారణ మందును వేశారు. పాడి రైతులకు మినరల్ మిక్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లష్టర్ గోపాల మిత్ర సూపర్‌వైజర్ చిన్నయ్య, గోపాల మిత్ర సిబ్బంది రాము, జక్కయ్య, పుల్లారావు, నాగేంద్ర పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా పంచాయతీ సహకారంతో ముళ్ళ కంచ ఏర్పాటు

**కారేపల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త) :**
ఎంపీడీవో కార్యలయం చుట్టూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది సహకారంతో శుక్రవారం ఫెన్సింగ్ చేశారు ఎంపీడీవో కార్యాలయంలో కార్యక్రమం కింద నాటిన మొక్కలకు పరిరక్షణతో ఏర్పాటుకు సంబంధించి గత ఎనిమిది నాలుగు నెలలుగా పెండింగ్లో ఉండటంతో భాగ్యనగర్ తండా సర్పంచి సుజాత బన్సీలాల్ గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పాటు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు ఇటీవలే ఎంపీడీవో కార్యాలయం ముందు అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు సహకారంతో గేటు ఏర్పాటు చేశారు. ప్రజా అవసరాలను గుర్తించి అడిగిన తక్షణమే ఫినిషింగ్ ఏర్పాటుకు సహకరించిన పంచాయతీ సిబ్బంది సర్పంచును ఎంపీడీవో చంద్రశేఖర్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ సర్పంచి సుజాత బన్సీలాల్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పంథా జిల్లా తరగతులను విజయవంతం చేయాలి

**కారేపల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త) :**
సిపిఐ ఎంఎల్ పంథా ఖమ్మం జిల్లా క్లాసులు సెప్టెంబర్ 23,24 తేదీలలో కారేపల్లిలో నిర్వహిస్తున్నామని ఈ క్లాసులను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకేనేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కారేపల్లిలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవంలో పెరుగుతున్న మత అసహనాల, కార్పొరేట్ దోపిడి నేపథ్యంలో ప్రజలను నిరంతరం జాగృత పరిచి పాసిజానికి వ్యతిరేకంగా వ్యతిరుకంగా నిలబెట్టాల్సిన కర్తవ్యన్ని కమ్యూనిస్టులపై ఆరు ఈ నిర్వహణలో భాగంగా ప్రజాపంద జిల్లా క్లాసులు



నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రారంభిస్తారని వివిధ అంశాలపై ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కేచ్చల రంగయ్య రమేష్ పట్నాయక్ జి వెంకటేశ్వర్లు ఆవుల అశోకులు బోధిస్తారని ఆయన తెలిపారు. క్లాసులను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని ఆయన కోరారు. అంగన్వాడీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని ఇది అన్యాయం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు గడిచిన పది రోజులుగా రోడ్లమీద ఉన్న కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలనది కోరారు. అంగన్వాడి సమ్మెకు ప్రజా పంథా అండగా ఉంటుందని ప్రజల్ని కూడా కదిలిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ నాయకులు గుమ్మడి సందీప్ రాకేష్ తేజనాయక్ వెంకటేశ్వర్లు సక్రు, లక్ష్మీనరసి పాపారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఆశా వర్కర్లకు 18వేల వేతనం నిర్ణయించాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :**
ఆశ వర్కర్లకు 18 వేల రూపాయలు వేతన నిర్ణయించాలని కోరుతూ శుక్రవారం మండల వైద్యాధికారి సురేష్ కు ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు ఆ సందర్భంగా సిఐటి యూనియన్ నాయకులు నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంలు, మైదాన ప్రాంతంలో గత 18 సంరాల నుండి పనిచేస్తున్నారన్నారు రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారని. వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారన్నారు ఆశా వర్కర్లు రిజిస్టర్స్ రాయడం,సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అంజేయడంతో పాటు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలందించడంతోపాటు కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కళ్యాణి కమల కుమారి సరస్వతి పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం



**కారేపల్లి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :**
మండల పరిధిలోని గేటు కారేపల్లి లో ఆంజనేయ స్వామి గుడి పరిసరాలలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సాయిని సైదయ్య, నూకల నగేష్, భూక్య కిరణ్, పొన్నం నాగేశ్వరరావు, సర్పంచ్ భూక్య కల్పన, పంచాయతీ సెక్రటరీ కృష్ణవేణి, గ్రామస్తులు సాయిని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవసరాలకు అనుగుణంగా లయన్స్ సేవలు

**వైరా,సెప్టెంబర్22,(ప్రభాతవార్త):**
ప్రజల యొక్క ఖచ్చిత అవసరాలను తీర్చే విధంగా లయన్స్క్లబ్ వైరా సేవలు అందిస్తుందని విడిజి2 నంబూరు మధు అన్నారు. రెబ్బవరం గ్రామం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు బిసి కాలనీకి చెందిన నిరుపేద బాలింత చింతల తిరుపతమ్మ యొక్క కుటుంబ పరిస్థితులను అంగన్వాడీ వారి ద్వారా తెలుసుకొని బాలింతకు అవసరమైన బెడ్షీట్స్, చీరలు, మగ బిడ్డకు అవసరమైన ఉయ్యాల, బేబి బెడ్, బేబి దోమతెర, బాలింతకు అవసరమైన ఆహార పదార్థాలు క్లబ్ సభ్యులు కన్యదారి హనుమాయమనమ సహకారంతో అందించారు. ఈకార్యక్రమంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కన్యదారి హనుమాయమ్మ, అంగన్వాడీ ఉపాధ్యాయులు సిహెచ్.వాసవి, కె.అన్నపూర్ణ, పి.కోటేశ్వరి, రమాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత



**వైరా,సెప్టెంబర్22,(ప్రభాతవార్త):**
వైరా మండలం గరికపాడు గ్రామం నందు జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత క్షేత్రస్థాయిలో పర్యటించారు. అందులో భాగంగా రైతులు సాగు చేస్తున్నటువంటి మిరప, పత్తి, వరి పంటలను పరిశీలించారు. ఇందులో సాగు చేస్తున్న పంటలు సర్వే నెంబర్ వారీగా, పంటల వారీగా రైతుబంధు పోర్టల్లో నమోదు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనలో భాగంగా రైతులతో మాట్లాడుతూ పంట రుణమాఫికి సంబంధించిన రైతులు రుణమాఫి పొందిన రైతులతో మాట్లాడారు. రుణమాఫి ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. అర్హత కలిగిన రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. అదేవిధంగా మిరప పంటలో ముఖ్యంగా జెమిని వైరస్ గుర్తించారు. వైరస్ను గుర్తించిన వెంటనే రైతులు అప్రమత్తమై తగిన యాజమాన్య పద్ధతులను చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పిఎసిఎస్ గరికపాడు యూరియా స్టాక్ను పరిశీలించారు. రైతులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, యూరియా కావాల్సినందత అందుబాటులో ఉందని తెలియజేశారు. ఏపిజివిబి బ్రాహ్మణపల్లి బ్యాంకు, డిసిసిబి వైరా బ్యాంకులను సందర్శించి బ్యాంకు మేనేజర్లతో మాట్లాడి గ్రామాల వారీగా రుణమాఫి పొందిన వారి యొక్క వివరాలు, ఇంకా రుణమాఫి జరగాల్సిన రైతులు వివరాలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పవన్కుమార్, ఏఈవో వెంకటనర్సయ్య, సైదులు, పిఏసిఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యప్రముఖుడు 'చేదే'మృతి

**మధిర,సెప్టెంబర్22(ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్యనాయకుడు, శ్రీలక్ష్మీశ్రీనివాస థియేటర్ అధినేత చేదే వెంకటేశ్వర రావు(73) గుండెపోటుకు గురై హైదరాబాద్లోని ఒప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. ఈయన మృతిపట్ల పట్టణానికి చెందిన పలువురు వర్తకవ్యాపారవర్గాల ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

## ఎంఈఓ ను సన్మానించిన ఉపాధ్యాయ సిబ్బంది



**కారేపల్లి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :**
కారేపల్లి సింగరేణి మండలం పేరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ దుగ్గిరాల జయరాజును శుక్రవారం టి పి టి ఎఫ్ సింగరేణి మండల శాఖ తరపున ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో కృషి చేయాలని సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మల్లం హరీష్ జిల్లా బాధ్యులు బి. రవి సుధాకర్ జిల్లా కల్చరల్ కన్వీనర్ కొద్ది బైముంది కామల్ల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన న్యూలిటిల్ ఫ్లవర్



**వైరా,సెప్టెంబర్22,(ప్రభాతవార్త):**
ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మండలస్థాయి క్రీడల్లో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 17 బాయ్స్ విభాగంలో సీనియర్ బాయ్స్ ఖోఖో ప్రథమ బహుమతి, వాలీబాల్ ద్వితీయ బహుమతిని సాధించారు. అండర్ 14 విభాగంలో ఖోఖో ప్రథమ బహుమతిని సాధించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పి.భూమేష్రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీ మ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, పిఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా పూజలందుకుంటున్న గణనాధులు





**సత్తుపల్లి, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలో పలు గ్రామాలలో పెద్ద ఎత్తున మండపాలు ఏర్పాటు చేసి గణనాధులకు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం గణనాధుడికి పురోహితులు వేద మంత్రోశ్చరణల నడమ ప్రత్యేక అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం పూజల అనంతరం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదాలను భక్తులకు అందిస్తున్నారు. సత్తుపల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గణనాధుడిని ఏర్పాటు చేసి నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన గణేశుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజులు పాల్గొని ప్రత్యే క పూజలు చేశారు. పట్టణంలోని గణేష్ ఉత్సవాలను పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు ఎదురుగా ప్రసన్న గణపతి ఉత్సవ కమిటీ ఆధ ్వర్యంలో, సత్తుపల్లి రామాలయం ఆవరణలో, వాసవి క్లబ్ గ్రేటర్ మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించడంతో పాటు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాలు చేస్తూ రాత్రి వేళలలో భక్తుల వోనదం కోస పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సత్తుపల్లి పోస్టాఫీస్ ఎదురుగా జవహర్ నగర్, హనుమాన్ నగర్, యోవహాన్‌నగర్, గాంధీనగర్, జూపల్లి కంటి ఆస్పత్రి సందు, రాజీవ్‌నగర్, ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాంతాలలో గణపతి మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## సతెమ్మతల్లి గుడికి స్థలాన్ని కేటాయించండి డిఎఫ్‌వోను కలిసిన గ్రామస్థులు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం, కిష్టారం,చెరుకుపల్లి గ్రామాల మధ్యలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ అమ్మవారి దేవాలయానికి స్థలం కేటాయించాలని కిష్టారం గ్రామానికి చెందిన ప్రముఖులు ములకలపాటి విష్ణువర్ధన్‌రావు, ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్,ఐఎన్‌ఐటియుసి కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, చెట్టుమాల ఈశ్వర్‌లు ఖమ్మం డిఎఫ్‌వో సిద్దార్థ విక్రమ్ సింగ్‌ను కలిసి వివరించారు. అతి పురాతన కాలం నుండి సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవాలయంలో కిష్టారంతోపటు చుట్టు పక్కల గ్రామాలైన చెరుకుపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజలు అమ్మవారిని పూజిస్తుంటారని, ఇట్టి అమ్మవారికి ఉన్నటువంటి స్థలం గతంలో పనిచేసిన అటవీ అధికారి అడ్డు చెబుతున్నారని, అమ్మవారికి ఉన్నటువంటి ఆ స్థలాన్ని పరిశీలించి అమ్మవారి దేవాలయానికి కేటాయించాని డిఎఫ్‌వోను వారు కోరారు. ఇట్టి స్థలాన్ని సంబంధిత ఎండివో పరిశీలన చేసి ఖమ్మం ఆఫీస్‌కు పంపించాలని ఎఫ్‌డిఓ మంజులకు డిఎఫ్‌వో సూచించారు.

## తహాశీల్దార్, వైద్యాధికారులకు ఆశా వర్కర్ల సమ్మె నోటీస్‌లు



**తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో తహాశీల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి శుక్రవారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఆశాలతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని వారి న్యామైన డిమాండ్లు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల జేఏసి నాయకులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఆశాలు చేసే న్యాయమైన పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, తాళ్ళ రాణి, నాగవేణి, కళ్యాణి, దేవికర్ణ, మరియమ్మ, జ్యోతి, నీలిమ, విజయ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభించిన కొండూరు



**కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్లూరు పట్టణ పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేటలో వినాయకుని సన్నిధిలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాస వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, వైకుంఠం శ్రీను, మద్దినేని లోకేష్, కొంగర కోటయ్యా, అభిలాష్, ఉబ్బర శ్రీను, మాటూరి జనార్ధన్, లాల్‌సింగ్ నాయక్, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరుగట్ల అంగన్‌వాడీ సెంటర్లో పోషణ మాసోత్సవాలు



**పెనుబల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** మండల పరిధిలోని లంకపల్లి సర్కిల్ ఏరుగట్ల గ్రామపంచాయితీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లో శుక్రవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల ఎంపిపి లక్కినేని అలేఖ్య, సర్పంచ్ లక్కినేని శ్యామలాదేవి, షేక్ మెహరున్నీసాబేగం, సూపర్‌వైజర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిరు ధాన్యాలు, పోషకాహారం రెగ్యులర్‌గా వచ్చి అంగన్‌వాడీ సెంటర్లో అందించే పాలు, గుడ్డు, ఆహారంను తీసుకుని రక్తహీనత లేకుండా చూసుకోవాలని, పరిసరాల్లో దొరికే ఆకు కూరలు, కూరగాయలు తీసుకోవడం వలన రక్తహీనత బారిన పడకుండా ఉంటారని అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు జరిపి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు గ్రామస్థులతో పోషణ అవగాహన నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లులు, గ్రామ సెక్రటరి ఆదినారాయణ, ఆశా గంగ, గ్రామ దీపిక జమలావతి, అంగన్‌వాడీ టీచర్లు వి. సుశీల, షేక్ మీరాభి, పి. రాఘవమ్మ, ఆయాలు కె. కృష్ణవేణి, ఆర్. ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## దశాబ్ది సంపద వనాలను సందర్శించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి



**కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** కల్లూరు మండల పరిధిలోని గోకవరం, నారాయణపురం, కల్లూరు గ్రామపంచాయితీల నందు హరితహారం ద్వారా చేపట్టినటువంటి దశాబ్ది సంపద వనాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి మెరుగు విద్యాచందన శుక్రవారం క్షేత్రసందర్శన చేశారు. అనంతరం స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి ఏపిఎం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన రాగమయి



**కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి చెందిన మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణను శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దారా రంగా, షేక్ ఉస్మాన్, షేక్ తురాబ్ అలీ, ఏనుగు సత్యంబాబు, యనుముల రాము, బాణోత్ పంతులు, పసుపులేటి శ్రీను, నల్లగట్ల పుల్లయ్య, షేక్ యాకుబ్ వలి, చిత్తులూరి నరేష్, సంగం రామకృష్ణ, షేక్ ఇబ్రహీం, శ్రీను, దండు రాములు, గొర్ల రామయ్య, భూక్యా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

***శ్రీ గణేష్ విగ్రహ మందిరంలో ప్రత్యేక పూజలు...***



వినాయక చవితిని పురస్కరించుకుని కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ విగ్రహ మందిరంలో డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దారా రంగా, షేక్ ఉస్మాన్, షేక్ తురాబ్ అలీ, ఏనుగు సత్యంబాబు, యనుముల రాము, బాణోత్ పంతులు, పసుపులేటి శ్రీను, నల్లగట్ల పుల్లయ్య, షేక్ యాకుబ్ వలి, చిత్తులూరి నరేష్, సంగం రామకృష్ణ, షేక్ ఇబ్రహీం, శ్రీను, దండు రాములు, గొర్ల రామయ్య, భూక్యా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 58 జీఓ, గృహలక్ష్మి పట్టాలు పంపిణికి సిద్ధం

**కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** కల్లూరు రెవన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాలకు చెందిన గృహలక్ష్మి, 58 జీఓ పట్టాల పంపిణీకి సిద్ధమైనట్లు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. పెనుబల్లి 500, సత్తుపల్లి 437, సత్తుపల్లి రూరల్ 454, తల్లాడ 99, కల్లూరు 600, వేంసూరు 450 మొత్తం 2950 ఈ నెల చివరికెల్లా లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా డివిజన్ పరిధిలోని 58 జీఓ పట్టాలను కూడా పంపిణి ఈ నెల చివరిలోపు లబ్దిదారులకు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

# కేసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడమే లక్ష్యం: రాయల

### అధిష్ఠానం పరిశీలనలో నాపేరు ఉంది

నేలకొండపల్లి, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేసే విషయం పార్టీ అధిష్ఠానం వద్ద పరిశీలనలో ఉందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ విజయభేరీ సభలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను ఇంటింటికి వెళ్ళి ప్రచారం చెయ్యాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులదేనని ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు నెరవేర్చేందుకే 2014లో ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధీ



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి ందని ఆయన చెప్పారు. దురదృష్టవశాత్తు తొమ్మిదిన్నరేళ్ళుగా ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ తన పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమౌతుందని ఆయన చెప్పారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ఆయన చెప్పారు. తెలంగాణ కోసం ఉద్యమించిన వారికి ఇళ్ళ స్థలాలు ఇస్తామని ఆయన చెప్పారు. భార్య,భర్తలకు చేయూత పథకం క్రింద పెన్షన్లు ఇస్తామని ఆయన చెప్పారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తప్పక అవకాశం కల్పిస్తామని ఏఐసిసి నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ చెప్పారన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే వారందరికి గౌరవం ఇస్తామని ఆయన తెలిపారు. అనంతరం, బుద్దారం గ్రామం నందు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేస్తూ అందచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బోయిన వేణు, రాయపూడి నారాయణరావు, కందిమళ్ళ హరిబాబు, సూరేపల్లి రవి, షేక్.యాకూబ్‌మియా, చిట్యాల రమేష్, మామిడి సుభద్ర, యువజన కాంగ్రెస్ నాయకులు పగిడికత్తుల సుదర్శన్, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, విజయ్, సంతోష్, హరీష్, ఉపేందర్, సుమన్ పాల్గొన్నారు.

# తుమ్మల నిర్ణయానికే కట్టుబడి ఉంటాం

తిరుమలాయపాలెం ప్రభాతవార్త : అభివృద్ధికి మారుపేరైన తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలోనే వెనుకబడిన పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే వేలాది ఎకరాల బీడు భూములకు సాగునీరు అందించిన తుమ్మల నాగేశ్వరరావు వెంటే మేముఉంటామని పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలాల నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు వెయ్యి మంది ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చగా మారింది. తుమ్మల వ్యక్తిగతనాయకులు సాదు రమేష్ రెడ్డి మాట్లాడుతూ....2018 ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావుని సొంత పార్టీ వారే వెన్నుపోటు పొడిచి ఓడించిన వారిని తన పార్టీలో చేర్చుకొని తీవ్ర అన్యాయం చేశారని తుమ్మల వర్గీయులు



ఎంతో సహనంతో చూశారని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావుకి పాలేరు టికెట్ ఇస్తారని ఆశించినప్పటికి ఇవ్వకపోవడంతో తుమ్మల వర్గీయులు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఇటీవల తుక్కుగూడా విజయభేరి సభలో తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో తమ వర్గీయులు ఎంతో ఆనందంతో ఉన్నారు. ఎట్టి పరిస్థితిలోనైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సమాయత్తమౌతున్నారు. ఉమ్మడి ఖమ్మంలో 10 నియోజకవర్గ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో 4మండలాల ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నర్సరీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### వార్త కథనానికి స్పందన

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : తిరుమలాయపాలెం మండలంలో అక్రమంగా నర్సరీలు నిర్వహిస్తున్నారని వార్త దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన పాలేరు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి అపర్ణ స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన మొక్కలను అందించేందుకు ఉద్యానవన శాఖ అధికారులకు పూర్తా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. కానీ మండలంలో రైతులను అడ్డగోలుగా మోసం చేస్తూ పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న



అనుమతులేని ఎన్నో నర్సరీల పేరుతో రైతేల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. మండల పరిధిలోని జూపేడ గ్రామంలో ప్రాధాన రహదారి వెంబడి ఉన్న ఓ నర్సరీ పేరుతో యజమాని రైతేలకు నాసిరకం మొక్కలు విక్రయిస్తూ రైతేలను మోసం చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. నర్సరీని ఉద్యమనశాఖ అధికారి అపర్ణ జూపెడ గ్రామంలోని నర్సరీ పరిశీలించి తగు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా రైతులకు మొక్కలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లో రైతులను నర్సరీల పేరుతో మోసం చేస్తే తగు మూల్యం చెల్లించుకుంటారని రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని గుర్తింపు లేని నర్సరీలను వెంటనే నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# 26న అంగన్‌వాడిల చలో హైదరాబాద్

కామేపల్లి, ప్రభాతవార్త: ఈనెల 26లోపు అంగన్ వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటరామాంజనేయులు హెచ్చరించారు. సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు.అ అంగన్‌వాడి ఉద్యోగులు కోరుతున్నది గొంతెమ్మ కోరికలు ఏమి కాదన్నారు.ప్రభుత్వమే విడుదల చేసిన కనీస వేతనాల సవరణలో పేర్కొన్న లెక్క ప్రకారమే టీచర్‌కు రూ.26 వేలు,హెల్పర్‌కు రూ.18 వేలు అడగటం జరుగుతుందన్నారు.40 సంవత్సరాల కాలం పని చేసిన తర్వాత కూడా ఉట్టి చేతులతో ఇంటికి పోవలసిన దుస్థితి



ఏర్పడిన కారణంగా రిటైర్మెంట్ బెనిఫిట్ ను అడుగుతున్నామన్నారు .ఇంతకాలం ప్రభుత్వం కిందనే పనిచేసాము కనుక కనీసం వృద్ధాప్యంలో శేష జీవితాన్ని సంతోషంగా గడపటానికి సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం రిటైర్మెంట్ సమయంలో వస్తున్న శాలరీలో సగభాగాన్ని గ్రాట్యుటీగా పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని అడగడంలో తప్పేంటో జవాబు చెప్పాలన్నారు. . .అస్సాం,కేరళ కర్ణాటక,తమిళనాడు వంటి రాష్ట్రాలలో హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు గ్రాడ్యుటీ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారన్నారు. ఈ నెల 26 వరకు అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టి నిరసన రాష్ట్ర, కేంద్రానికి తెలిసేలా చేస్తామని హెచ్చరించారు. .ఈ కార్యక్రమంలో దుగ్గి కృష్ణ, సిపిఐ ఎంఎల్ఏ ప్రజాపందా నాయకులు కోలా లక్ష్మీనారాయణ ఎం.మరియమ్మ, వి.అది లక్ష్మి, దుగ్గి పాపారాణి, మాలోతు లక్ష్మి, డి.విజయకుమారి, పుష్ప తదితరులు పాల్గొన్నారు




## సమ్మె నోటీసును అందచేసిన ఆశ వర్కర్లు



నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె జరుపనున్నట్లు ఆశవర్కర్ల సంఘం మండల నాయకులు బి.విజయ, జి.జ్యోతి, ఎస్.జ్యోతి, బి.విజయలక్ష్మీ, నాగమణి, కవిత, కళావతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, హెల్త్ అండ్ మెడికల్ జిల్లా అధ్యక్షుడు కొండలరావు ఆధ్వర్యంలో వారు నేలకొండపల్లి సిహెచ్‌వో వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌కు సమ్మె నోటీసు అందచేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మహా అన్నదానం

ముదిగొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : మండలంలోని భాణాపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎస్సీ కాలనీలోని బాల గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఆవుల లక్ష్మారామ హాజరై అన్నదానంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల సమ్మెకు బీఎస్పీ మద్దతు



కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో అంగన్వాడి టీచర్లు,ఆయాలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బీఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతును శుక్రవారం తెలియజేసింది.సమ్మె శిబిరాన్ని ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాదావత్ ప్రతాప్,భద్రాద్రి జిల్లా కార్యదర్శులు లతాకుల కాంతారావు,చిప్పలపల్లి శ్రీనివాసరావులు సందర్శించి మద్దతును తెలిపారు. బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,జీవిత బీమా కల్పించాలి,హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. .హక్కులు సాధించుకోవడానికి అసెంబ్లీ ముట్టడి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ కామేపల్లి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ధరావత్ శ్రీకాంత్, మండల నాయకులు అజ్మీర వెంకన్న, రాంప్రసాద్,కామేపల్లి సిఐటియు అంగన్ వాడి అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి పాపారాణి, ఎస్.నాగమణి ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు తలారి విజయకుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుకు ఎకరాకు రూ.50 వేల వరకు రాయితీ

**ఆయిల్‌ఫామ్ సాగు ప్రగతిపై**

**కలెక్టర్ సమీక్ష**





**కొత్తగూడెం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

ఆయిల్‌ఫాం సాగుకు సంబంధించి జిల్లా వ్యవసాయాధికారులతో కలెక్టర్ ప్రియాంక అలా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో వానాకాలం, యాసంగి కాలాలకు కేటాయించిన 20,500 ఎకరాలు లక్ష్యాన్ని క్లస్టర్ వారీగా సాధించాలని ఆదేశించారు. సమస్త వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన వన అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, ఆయిల్ ఫాం కంపెనీ ఫీల్డు అధికారుల క్లస్టర్ పరిధిలో అర్హులైన రైతుల నుంచి ఆయిల్‌ఫాం మొక్కల సరఫరాకు డిడిలు తీసుకోవాలని ఒక్క ఎకరానికి 57 మొక్కలు, ఒక మొక్కకు రూ.20 చొప్పున ఎకరానికి రూ.1140 ఇచ్చిన లక్ష్యంను రోజువారీగా సాధించాలని ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ఒక ఎకరాకు మొక్కలకు, అంతర పంటలకు, యాజామాన్యంను, బిందు సేద్య పరికరాలకు రూ.50 వేల వరకు నాలుగు సంవత్సరాల వరకు రాయితీ కల్పిస్తుందన్నారు. రైతులను లాభదాయకమైన పంటల వైపు మరలే విధంగా నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా వారీగా సమీక్షించారు. ప్రతి క్లస్టర్‌లో ఎక్కువ విస్తీర్ణం కలిగిన అబ్జెంటీ లాండ్ లార్డ్స్ గుర్తించి ఆయిల్ ఫాం సాగు అయ్యే విధంగా సకల చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, మండల వ్యవసాయాధికారులు, ఉద్యానవన అధికారులు, సహాయ సంచాలకులు, ఆయిల్ ఫాం కంపెనీ ఫీల్డు అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో అండర్ 15సబ్ జూనియర్ నేషనల్ మిక్స్ డబుల్స్‌లో జాతీయస్థాయిలో బ్యాట్మెంటన్లో మూడో స్థానం సాధించిన కురుసం మహాకృష్ణను ఆయన అభినందిస్తూ అలాగే రాష్ట్ర స్థాయిలో జరిగిన 9వ తెలంగాణ స్టేట్ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో బాలుర తరుపున డబుల్ స్లో ప్రథమ స్థానం సాధించాడని, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు వారికి ఇష్టమైన క్రీడలలో మంచి తర్ఫీదు ఇచ్చి పిడి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా కృషి చేయాలని అన్నారు. మారుమూల ప్రాంతమైన దీపురుపల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటూ బ్యాట్మెంటన్‌టలో రాణిస్తూ 33 రాష్ట్రాలు పాల్గొన్న ఈ టోర్నీలో జ్వాలా గుత్తా స్టేడియం హైదరాబాదులో జరిగిన ఈ క్రీడలలో డబుల్ స్లో పాల్గొని మూడో స్థానం సంపాదించడం చాలా గర్వకారణమని ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులకు పాఠశాల హెచ్‌ఎంకు తరిపీదు ఇచ్చిన పిడికి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ పాఠశాల హెచ్‌ఎం భద్రమ్మ పిడి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నియోజవర్గ అభివృద్ధే ధ్యేయం

**ఎమ్మెల్యే వనమా**

**పాల్వంచ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా తాను పాలన సాగిస్తున్నానని కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని సోములగూడెం, లక్ష్మీదేవిపల్లిలో రూ. 1.50 కోట్ల వ్యయంతో అటవీ శాఖాధ్వర్యంలో నిర్మించిన పాల్వంచ నందనవనం పార్కును వనమా ప్రారంభించారు. 250 ఎకరాల్లో 5 కిలో మీటర్ల వరకు చుట్టూ కంచెతో 2.50 కిలో మీటర్ల వరకు మార్నింగ్ వాక్‌కు రోడ్డుతో చుట్టూ వందలాది చెట్లతో పార్కు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా అటవీశాఖాధికారులతో వనమా బ్యాటరీ కారులో పార్కు చుట్టూ తిరిగారు. పార్కులో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న మహిళలతో మాట్లాడారు. సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ ఆశీస్సులతో కొత్తగూడెం న ఇయోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిఎఫ్ఓ బి.భీమా నాయక్, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఎఫ్‌డిఓ వి.తిరుమలరావు, రేంజ్ ఆఫీసర్ ఎం.అనిల్ కుమార్, వనమా రాఘవేంద్రరావు, డిసిఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, జడ్పిటిసి బరపాటి వాసుదేవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యారాంబాబు, ఎంపిటిసి సిహెచ్.మోహనరావు, సొసైటీ చైర్మన్ కాంపల్లి కనకేష్, సర్పంచులు కాశమ్మ, అమర్‌సింగ్, నక్కుబాయి, పెద్దగుడి డైరెక్టర్ ఎస్‌విఆర్‌కె ఆచార్యులు, గంధం వెంగళరావు, బిఆర్‌ఎస్ మండలాధ్యక్షులు మల్లెల రామ్మూర్తి, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, రమణమూర్తి, నాయకుడు, కాల్వ ప్రకాశరావు, దాసరి నాగేశ్వరరావు, మల్లెల రవిచంద్ర, మేడిద సంతోష్, శేఖర్, నాగ, మదార్, దుర్గా ప్రసాద్, నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి రేంజర్‌పై అవినీతి ఆరోపణలు

**పనులు తక్కువ చేసి ఎక్కువ నిధులు స్వాహా ...!**

**విచారణ జరిపిన స్క్వాడ్ డిఎఫ్ఓ బృందం**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

సత్తుపల్లి అటవీ అభివృద్ధిశాఖ అధికారిగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన రేంజర్ వెంకటేశ్వర్లు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆ శాఖ హెడ్ ఆఫీస్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు వరంగల్ జోనల్ స్క్వాడ్ డిఎఫ్‌వో నాగభూషణం ఆధ్వర్యంలో రేంజర్ సందీప్‌రెడ్డి, డీఆర్‌వో వెంకట్రావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ఏడుకొండలు నలుగు సభ్యులుగల బృందం బుధ, గురువారాలు సత్తుపల్లిలో మకాం వేసి రేంజర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. రేంజర్ వెంకటేశ్వర్లు చేసిన పనులకు మరియు పనులు చేయకుండా నిధులు డ్రా చేసినవి తదితర వాటిపై స్వాడ్ బృందం విచారణ జరిపినట్లు తెలిసింది. పట్టణ లో అనుకున్న సుమారు 150 హెక్టారుల ఫారెస్టును అర్బన్ ఫార్కుగా ప్రజల అవసరాల కోసం తీర్చి దిద్దుదామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక శ్రద్ధతో సింగరేణి సేఫ్ నిధులు లక్షలాది రూపాయలు విడుదల చే యించారు. అలాగే డిపార్ట్‌మెంట్ నుండి కొత్త ప్లాంటేషన్‌ల ఏర్పాటుకు వివిధ పనుల కోసం ఆ శాఖ లక్షలాది నిధులు మంజూరు చేసింది. ఇట్టి నిధులు సమక్రమంగా పనులు చేయకుండా లక్షలాది రూపాయల నిధులు రేంజర్ స్వాహా చేశారని హెడ్ ఆఫీస్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ప్రభాత వార్తకు ఆ శాఖ ప్రతినిధుల ద్వారా అందిన వివరాల ప్రకారం ... గత ఏడాది చంద్రాయి పాలెం (బుగ్గపాడు) ప్లాంటేషన్ , గొల్లగూడెం బీటు (లంకపల్లి) లలో సుమారు 30 హెక్టా రులలో పై ప్లాంటేషన్‌లు ఏర్పాటు చేయడానికి దాదాపు రూ. 3 కోట్లు నిధులు ఖర్చు చేసినట్లు, అదే విధంగా సత్తుపల్లి అర్బన్ పార్కుకు సుమారు రూ. 80 లక్షలు ఖర్చు చేసినట్లు వీటిలో రోడ్ల పేరుతో, వాచ్ టవర్, గజిబో, ఏ 2 ఆర్స్, చుట్టూ పెన్సింగ్ తదితర పనులకు ఖర్చు చేసినట్లు ఫిర్యాదులు అందాయి. అదే విధంగా చెరుకుపల్లి, యాతాలకుంట, రేగళ్లపాడు తదితర గ్రామాలలోని వాగులలో ఇసుకను కూడా కొందరు దళారులకు అమ్మి సొమ్ము చేసుకు న్నారని, ఇదే కాకుండా పలు పనులను తక్కువ చేసి ఎక్కువ బిల్లులు చేసుకున్నారని, అసలు పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేసుకొని లక్ష లాది రూపాయలు ప్రజా ధనాన్ని స్వాహా చేశా రని స్థానికుల నుండి ఫిర్యాదులు హెడ్ ఆఫీస్‌కు వెళ్లాయని వారి ద్వారా తెలిసిం ది. శుక్ర వారం సత్తుపల్లికి వచ్చిన ఖమ్మం డిఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్ సింగ్ దృష్టికి రేంజర్ వెంక టేశ్వర్లుపై వచ్చిన ఫిర్యాదుల గురించి విలేకరులు అడుగగా, వాస్తవమేనని విచారణ నిమిత్తం వరంగల్ నుండి జోనల్ స్క్వాడ్ డీఎఫ్‌వో నాగ భూషణం బృందం వచ్చారని వారి రిపోర్టు అనంతరం రేంజర్ పై శాఖాపరమైన చర్యలు ఉంటాయని చెప్పారు.

## విద్యార్థినిలకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

**-ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు**

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

సబ్జెక్ట్ టీచర్లు పదవ తరగతి విద్యార్థినిలకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన సంబంధిత ఉపాధ్యాయులతో పాటు హెచ్‌ఎంలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంఓలని రామచంద్రుని పేట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబర్, లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూములు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పూర్తిస్థాయిలో సబ్జెక్టు అర్థమయ్యే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు బోధించాలని, తప్పకుండా విద్యార్థినుల యొక్క బేస్ లైన్ ఏ సబ్జెక్టుల్లో తక్కువ ఉందో పరిశీలించి వారికి దానికి సంబంధించిన మెలకువలు నేర్పించాలని అన్నారు. విద్యార్థినిలు వారు చదువుతున్న సబ్జెక్టులను ఆయన స్వయంగా పరిశీలించి దానికి సంబంధించిన అంశాలను విద్యార్థినిల చేత తెలుసుకొని దానికి సంబంధించిన పాఠ్యాంశాలను ఆయన స్వయంగా బోర్డుపై రాసి పిల్లల చేత చదివించారు. సంబంధిత సబ్జెక్టు టీచర్లు ముఖ్యంగా తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ మాత్రం పిల్లలు సబ్జెక్టులపై అవగాహన లేకుండా ఉంటే ప్రత్యేక తరగతులు తీసుకొని పదో తరగతిలో మంచి రిజల్ట్ వచ్చేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, పాఠశాల హెచ్‌ఎం వీరమ్మ, సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గ్రామం కొండవాయిలో ఉచిత వైద్యశిబిరం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా. రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు మారుమూల గ్రామమైన కొండవాయి గొత్తికోయ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 36 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలు ముగ్గురు జ్వరపీడితులు ముగ్గురుకు వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఇంటింటికి సర్వే చేసి సీజనల్ వ్యాధుల పట్ల గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వినియోగించు కోవాలని వేడిచేసి చల్లార్చిన నీటినే త్రాగాలని ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పీహెచ్‌ఎన్ వెంకటనర్సమ్మ, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం సావిత్రి, ఆశావర్కర్ పాల్గొన్నారు.